సూపర్ స్టార్ మహేష్ బాబు పుట్టినరోజు వేడుకలు: పేదలకు పండ్లు, పాలు, గ్రుడ్ల పంపిణీ



3లో

PCW తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd

సూపర్‌స్టార్ మహేష్ బాబు పుట్టినరోజున అన్నదానం, పండ్ల పంపిణీ



3లో

Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 03 సంచిక - 225 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- సోమవారం 10 ఆగస్టు 2026



# గిరిజన అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

## అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవం

- విజయవాడలో కార్యక్రమం... హాజరైన సీఎం చంద్రబాబు
- ప్రతి ఒక్కరూ వ్యక్తిగత బాధ్యత తీసుకోవాలని సీఎం పిలుపు
- జీవో నెంబర్ 3ను చట్టపరంగా కాపాడతామని ఆదివాసులకు భరోసా
- అరకు కాఫీ తరహాలో స్థానిక గిరిజన ఉత్పత్తులకు గ్లోబల్ బ్రాండింగ్

**అమరావతి ఆగస్టు 09(పిసిడబ్ల్యూ న్యూస్):** అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవం వేదికగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ఒక స్ఫూర్తిదాయక ప్రసంగం చేశారు. దేశభక్తి అంటే కేవలం సరిహద్దుల్లో పోరాడటం మాత్రమే కాదని, ప్రతి పౌరుడు తన వృత్తిలో విజయం సాధించి, సమాజానికి సేవ చేయడమే నిజమైన దేశభక్తి అని ఉద్బోధించారు. ప్రతి ఒక్కరూ తమకంటూ ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని, దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఆదివాసీ దినోత్సవం సందర్భంగా విజయవాడ అంబేద్కర్ కళావేదికలో జరిగిన సభకు చంద్రబాబు ముఖ్య


మిగతా 2లో.



### స్వాతంత్ర్య పోరాటానికి 'క్విట్ ఇండియా'

# కొత్త శక్తినిచ్చింది

- క్విట్ ఇండియా ఉద్యమం స్వాతంత్ర్య పోరాటానికి కొత్త ఊపునిచ్చిందన్న ప్రధాని
- ఉద్యమకారుల ధైర్యసాహసాలు, త్యాగాలు తరతరాలకు స్ఫూర్తిదాయకమని వ్యాఖ్య
- 'డూ ఆర్ డై' సంకల్పాన్ని దేశప్రజల్లో నింపిందని గుర్తు చేసుకున్న అమిత్ షా
- ఉద్యమకారులకు నివాళులర్పించిన ప్రధాని, కేంద్ర హోంమంత్రి, యూపీ సీఎం



**ఢిల్లీ ఆగస్టు 09(పిసిడబ్ల్యూ న్యూస్):** చారిత్రాత్మక క్విట్ ఇండియా ఉద్యమం స్వాతంత్ర్య సంగ్రామానికి కొత్త శక్తిని అందించిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఈ ఉద్యమ వార్షికోత్సవం సందర్భంగా ఆదివారం ఆయన స్వాతంత్ర్య సమరయోధులకు ఘనంగా నివాళులర్పించారు. వారి ధైర్యసాహసాలు, త్యాగాలు రాబోయే తరాలకు ఎల్లప్పుడూ స్ఫూర్తినిస్తూనే ఉంటాయని ప్రధాని పేర్కొన్నారు.ఆగస్టు విప్లవంలో పాల్గొన్న నేతలను, సమరయోధులను స్మరించుకుంటూ ప్రధాని మోదీ 'ఎక్స్'లో ఒక పోస్ట్ చేశారు. "మహాత్మా గాంధీ నాయకత్వ స్ఫూర్తితో ప్రారంభమైన క్విట్ ఇండియా ఉద్యమం

మిగతా 2లో.

# మమతా బెనర్జీ కారుపై రాళ్ల దాడి

- మృతి చెందిన కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించేందుకు వెళ్లగా ఘటన
- పోలీసుల సమక్షంలోనే దాడి జరిగిందని మమత ఆరోపణ
- దాడిని ఖండించిన బీజేపీ, తమకు సంబంధం లేదని వెల్లడి
- మరణాన్ని రాజకీయం చేస్తున్నారంటూ మమతపై సువేందు అధికారి విమర్శ



**కోల్‌కతా ఆగస్టు 09(పిసిడబ్ల్యూ న్యూస్):** పశ్చిమ బెంగాల్‌లో రాజకీయాలు మరోసారి వేడెక్కాయి. మాజీ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ప్రయాణిస్తున్న కారుపై నిరసనకారులు దాడికి పాల్పడ్డారు. కోల్‌కతా సమీపంలోని ఉత్తర 24 పరగణాల జిల్లా హాలిసహర్‌లో ఈ ఘటన తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. ఆమె కాన్వాయ్‌పై కొందరు రాళ్లు, ఇటుకలు, వాటర్ బాటిళ్లు విసిరారు.

మిగతా 2లో.

### పెద్ది సుదర్శన్‌రెడ్డి కుటుంబానికి

# కేసీఆర్ పరామర్శ..



- రూ.2.25 కోట్ల ఆర్థిక సాయం అందజేత
- నల్లబెల్లిలో దివంగత ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి దశదినకర్మ
- హాజరై కుటుంబ సభ్యులను పరామర్శించిన కేసీఆర్
- రూ.2.25 కోట్ల ఆర్థిక సాయం చెక్కులు అందజేత
- సుదర్శన్‌రెడ్డితో అనుబంధాన్ని గుర్తుచేసుకుని భావోద్వేగం
- పార్టీ అండగా ఉంటుందని కుటుంబానికి భరోసా

**నర్సంపేట ఆగస్టు 09(పిసిడబ్ల్యూ న్యూస్):** బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ వరంగల్ జిల్లా నల్లబెల్లిలో పర్యటించారు. ఇటీవల అనారోగ్యంతో కన్నుమూసిన నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి దశదినకర్మ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుదర్శన్‌రెడ్డి కుటుంబసభ్యులను పరామర్శించి, వారికి పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. పార్టీ ప్రకటించిన రూ.2.25 కోట్ల ఆర్థిక సాయానికి సంబంధించిన చెక్కులను కేసీఆర్ స్వయంగా

మిగతా 2లో.

### రాజమండ్రి ఘటనలో గాయపడిన

# ప్రియాంక మృతి

- సికింద్రాబాద్ కిమ్స్ ఆసుపత్రిలో తుదిశ్వాస విడిచిన వైనం
- మరణాన్ని ధ్రువీకరించిన వైద్యులు
- ప్రమాదానికి కారణమైన ఇద్దరు నిందితులు ఇప్పటికే అరెస్ట్



**హైదరాబాద్ ఆగస్టు 09(పిసిడబ్ల్యూ న్యూస్):** రాజమండ్రిలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన మెడికో ప్రియాంక మృత్యువుతో పోరాడి ఓడిపోయింది. గత ఐదు రోజులుగా సికింద్రాబాద్‌లోని కిమ్స్ ఆస్పత్రిలో వెంటిలేటర్‌పై చికిత్స పొందుతూ ఆమె శుక్రవారం తుదిశ్వాస విడిచింది. ఓ వైద్యురాలిగా ఎంతో భవిష్యత్తు ఉన్న ప్రియాంక అర్ధాంతరంగా తనువు చాలించడంతో ఆమె కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది.

మిగతా 2లో.

# క్షేత్రస్థాయిలో పర్యటించాలి

- మంత్రులకు లోకేశ్ కీలక ఆదేశాలు
- 14 రోజుల్లో 40 లక్షల కుటుంబాలను కలిసిన టీడీపీ శ్రేణులు
- కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలనపై ప్రజలకు వివరణ




2లో.

# బస్సులారీ ఢీ..

## 35 మందికి గాయాలు!

- పామిడి మండలంలో ఘోర రోడ్డు ప్రమాదం
- ఇద్దరు డ్రైవర్లకు తీవ్ర గాయాలు.. 15 మంది పరిస్థితి విషమం
- బ్రిడ్జిపై నుంచి కిందకు పడిన వాహనాలు



2లో.

# నేటితో సర్ ఆఖరు

- హైదరాబాద్‌లో 40 లక్షల ఓట్లు గల్లంతు?.. ఓటర్ల జాబితా సర్వేతో భారీ మార్పులు!
- సుమారు 40 లక్షల ఓట్లు జాబితా నుంచి తొలగింపు అంచనా
- సొంతూరిలో ఓటు హక్కుకే వలసదారుల మొగ్గు
- సనత్‌నగర్‌లో అత్యధికంగా 45శాతం ఓట్ల రద్దుకు అవకాశం
- ఆగస్టు 17న విడుదల కానున్న ముసాయిదా ఓటర్ల జాబితా




2లో.

# గిరిజన అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

**మొదటిపేజీ తరువాయి**

అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ... గిరిజన సమాజానికి సమగ్ర అభివృద్ధి, సంక్షేమంపై పలు కీలక హామీలు ఇస్తూ, వారి హక్కులను కాపాడేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని భరోసా ఇచ్చారు.

సాధారణ ఆదివాసీ కుటుంబంలో పుట్టి, అనేక కష్టాలను అధిగమించి, దేశ ప్రథమ పౌరురాలిగా అత్యున్నత శిఖరాలను అధిరోహించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని చంద్రబాబు అన్నారు. ఆమె స్ఫూర్తితో గిరిజన యువత ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకోవాలని సూచించారు. జాతీయ జెండాతో పాటు మీ అజెండా కూడా ఉండాలని పిలుపునిచ్చారు.

“సంకల్పం బలంగా ఉంటే ఏదైనా సాధించవచ్చు. ద్రౌపది ముర్ము, అబ్దుల్ కలాం, బీఆర్ అంబేద్కర్, ఎన్టీఆర్, నరేంద్ర మోదీ వంటి మహనీయులంతా సాధారణ కుటుంబాల నుంచి వచ్చినవారే. ‘నేను ఏంటి? ఎలా ఎదగాలి? ఈ సమాజానికి, దేశానికి నేనేం ఇవ్వాలి?’ అనే లక్ష్యంతో పనిచేయాలి. మీ విజయం దేశ విజయమవుతుంది..“ అని ఆయన పేర్కొన్నారు. ఈ స్ఫూర్తిని వ్యాపింపజేసేందుకు ఆగస్టు 9 నుంచి 15 వరకు ‘అనే నేను‘ పేరుతో ఒక ఉద్యమంలా ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.

**గిరిజన ఉత్పత్తులకు గ్లోబల్ బ్రాండింగ్.. అరకు కాఫీ ఒక సక్సెస్ స్టోరీ**

గిరిజన ప్రాంతాల్లోని ఆర్థిక స్వావలంబనపై చంద్రబాబు ప్రత్యేకంగా దృష్టి సారించారు. తాను 25 ఏళ్ల క్రితం ఒక చిరు ప్రయత్నంగా ప్రారంభించిన అరకు కాఫీ, నేడు ప్రపంచవ్యాప్తంగా ప్రఖ్యాతి గాంచడాన్ని ఆయన గుర్తుచేశారు. “అరకు కాఫీకి నేనే పేరు పెట్టాను. దానిని మార్కెటింగ్ చేసి, ప్రధాని నరేంద్ర మోడీ నుంచి ఆస్ట్రేలియా ప్రధాని వరకు బహూకరించి, గ్లోబల్ బ్రాండ్‌గా నిలబెట్టాను. ఇవాళ పారిస్‌లో కూడా అరకు కాఫీ స్టాళ్లు ఉన్నాయి“ అని గర్వంగా ప్రకటించారు.

ఇదే స్ఫూర్తితో సీతంపేట పసుపు, రంపచోడవరం రబ్బర్, పార్వతీపురం పైనాపిల్, తేనె, తాటిబెల్లం వంటి స్థానిక ఉత్పత్తులకు విలువ జోడించి, బ్రాండింగ్ చేసి, మార్కెటింగ్ చేసే బాధ్యతను ప్రభుత్వమే తీసుకుంటుందని హామీ ఇచ్చారు. గిరిజన ప్రాంతాల్లోని రైతులు పండించే ప్రతి పంటకు గిట్టుబాటు ధర కల్పించి, వారిని ఆర్థికంగా బలోపేతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా వివిధ సంస్థలతో 19 అవగాహన ఒప్పందాలు



(ఎంఓయూ) కుదుర్చుకున్నట్లు వెల్లడించారు.

**మౌలిక వసతులు, విద్య, వైద్యానికి పెద్దపీట**

గిరిజన ప్రాంతాల సమగ్రాభివృద్ధికి నాలుగు కీలక రంగాలపై దృష్టి పెడుతున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించారు. మౌలిక సదుపాయాలు, విద్య, వైద్యం, ఆదాయ మార్గాల పెంపునకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు.

మౌలిక వసతులు: డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో 2,336 గిరిజన ఆవాసాలకు మిషన్ మోడ్‌లో రోడ్ కనెక్టివిటీ కల్పిస్తామన్నారు. ‘జల్ జీవన్ మిషన్‘ కింద 2027 డిసెంబర్ నాటికి ప్రతి గిరిజన ఇంటికి కుళాయి ద్వారా సురక్షిత నీటిని అందిస్తామని హామీ ఇచ్చారు. మారుమూల గ్రామాలకు సైతం టెలికాం కనెక్టివిటీ అందించి, డోలీ మోతలు లేని సమాజాన్ని నిర్మిస్తామన్నారు.

విద్య: ‘తల్లికి వందనం‘ కింద 4.92 లక్షల మంది గిరిజన విద్యార్థులకు రూ.650 కోట్లు అందించామని, ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యకు పెద్దపీట వేస్తున్నామని తెలిపారు. విశాఖలోని మేకవారిపాలెంలో 600 మంది విద్యార్థులతో ‘సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‘ ఏర్పాటు చేసి, ఐఐటీ వంటి జాతీయ పరీక్షలకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. ఏటా కనీసం 100 మంది గిరిజన విద్యార్థులు జాతీయ స్థాయి సంస్థల్లో సీట్లు సాధించడమే లక్ష్యమన్నారు.

వైద్యం: పాడేరులో మెడికల్ కాలేజీతో పాటు పార్వతీపురం, రంపచోడవరం, శ్రీశైలం వంటి ప్రాంతాల్లో మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రులు నిర్మిస్తామన్నారు. ‘సంజీవని‘ ప్రాజెక్ట్ ద్వారా ప్రతి ఒక్కరి ఆరోగ్య వివరాలను డిజిటలైజ్ చేస్తామని, సికిల్ సెల్ అనీమియా బాధితులకు రూ.10,000 పింఛను అందిస్తూ, వ్యాధి నిర్మూలనకు కృషి చేస్తామని ప్రకటించారు.

**జీవో నెంబర్ 3 పరిరక్షణకు కట్టుబడి ఉన్నాం**

గిరిజన ప్రాంతాల్లో ఉద్యోగాలు స్థానికులకే దక్కాలనే ఆశయంతో ఎన్టీఆర్ హయాంలో పురుడుపోసుకుని, తాను 2000 సంవత్సరంలో తీసుకొచ్చిన జీవో నెంబర్ 3ను కాపాడతామని చంద్రబాబు స్పష్టమైన హామీ ఇచ్చారు. సుప్రీంకోర్టులో ఈ జీవోను కొట్టివేయడానికి గత ప్రభుత్వ వైఫల్యమే కారణమని విమర్శించారు. “ఈ జీవోను చట్టపరంగా, రాజ్యాంగబద్ధంగా నిలబడేలా పటిష్టమైన కార్యాచరణ రూపొందిస్తాం. ఆదివాసుల హక్కుల పరిరక్షణకు ఈ ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఆవేశంతో కాకుండా ఆలోచనతో, అందరి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని దీనిపై ముందుకు వెళతాం“ అని భరోసా ఇచ్చారు.

గిరిజన ప్రాంతాలను కేవలం వెనుకబడిన ప్రాంతాలుగా కాకుండా, అపార అవకాశాలున్న ప్రాంతాలుగా చూస్తున్నామని, అక్కడి పచ్చదనం, స్వచ్ఛమైన వాతావరణాన్ని ఉపయోగించుకుని టూరిజం హబ్‌లుగా తీర్చిదిద్దుతామని అన్నారు. ప్రతి గిరిజన ఇల్లు ‘అతిథి గృహం‘గా మారాలని, తద్వారా ప్రపంచానికి ఆతిథ్యం ఇవ్వాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరూ ఒక చెట్టు నాటి, దానిని సంరక్షించడం ద్వారా పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. 2047 నాటికి ‘వికసిత్ భారత్‘, ‘స్వర్ణాంధ్రప్రదేశ్‘ లక్ష్యాలను సాధించడంలో ఆదివాసీలు కీలక పాత్ర పోషించాలని, వారి సర్వతోముఖాభివృద్ధికి ప్రభుత్వం అండగా ఉంటుందని ముఖ్యమంత్రి చంద్రబాబు పునరుద్ఘాటించారు.

# రాజమండ్రి ఘటనలో గాయపడిన ప్రియాంక మృతి

**మొదటిపేజీ తరువాయి**

వివరాల్లోకి వెళితే, ఆగస్టు 3వ తేదీన తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రిలోని ప్రసాదిత్యమాల్ ప్రాంతంలో ప్రియాంక తన స్కూటర్‌పై వెళుతుండగా ఈ దుర్ఘటన జరిగింది. మద్యం మత్తులో అతివేగంగా కారు నడిపిన సురవరపు దశ్వంత్, ఆండ్రూ జోసెఫ్ ఎడ్వర్డ్స్ అనే ఇద్దరు యువకులు ఆమె స్కూటర్‌ను ఉద్దేశపూర్వకంగా మూడుసార్లు ఢీకొట్టారు. ఈ ఘటనలో ప్రియాంక తలకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే ఆమెను రాజమండ్రిలోని స్థానిక ఆస్పత్రికి తరలించగా, పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం కుటుంబసభ్యులు హైదరాబాద్‌లోని కిమ్స్‌కు తరలించారు.

అక్కడ ఆమెను కాపాడేందుకు వైద్యులు తీవ్రంగా శ్రమించారు. అయినప్పటికీ ఆమె కోలుకోలేకపోయింది. శుక్రవారం మధ్యాహ్నం 3:25 గంటలకు ప్రియాంక తుదిశ్వాస విడిచినట్టు కిమ్స్ వైద్యులు ప్రకటించారు.

ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు, నిందితులు దశ్వంత్, ఆండ్రూలను ఇప్పటికే అరెస్ట్ చేశారు. వారిని కోర్టులో హాజరుపరచగా, న్యాయస్థానం 14 రోజుల రిమాండ్ విధించడంతో జైలుకు తరలించారు.

కాగా, తన కుమార్తె మృతికి కారణమైన వారిపై సాధారణ ప్రమాద కేసు కాకుండా, హత్య కేసు నమోదు చేయాలని ప్రియాంక తండ్రి డిమాండ్ చేశారు. ఇది కేవలం ప్రమాదం కాదని, ఉద్దేశపూర్వకంగా చేసిన హత్యేనని ఆయన ఆరోపిస్తున్నారు. పోలీసులు కూడా సీసీటీవీ ఫుటేజి పరిశీలించిన అనంతరం, కావాలనే ఢీకొట్టినట్టు గుర్తించారు. హత్యాయత్నం సెక్షన్లతో కేసును మరింత పకడ్డందీగా మార్చారు.ప్రియాంక స్వస్థలం తెలంగాణలోని గద్వాల జిల్లా అయిజ మండలం ఎక్లాస్ పూర్. ఆమె ఎంబీబీఎస్ అనంతరం రాజమండ్రిలో పీజీ చేస్తోంది. ఇప్పుడు ఆమె మృతితో స్వగ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది.

**మెడికో ప్రియాంక కుటుంబానికి రూ.20 లక్షల సాయం ప్రకటించిన సీఎం చంద్రబాబు**

రాజమండ్రిలో కారు ఢీకొట్టిన ఘటనలో మృతి చెందిన వైద్య విద్యార్థిని ప్రియాంక కుటుంబానికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు రూ. 20 లక్షల ఆర్థిక సహాయం ప్రకటించారు. ఆమె మరణ వార్త తనను తీవ్రంగా కలచివేసిందని, ఈ ఘటన అత్యంత విషాదకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం జిల్లా అధికారులతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో ఆయన ఈ మేరకు ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. ప్రియాంక కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. బాధిత కుటుంబానికి తక్షణమే రూ. 20 లక్షల సహాయం అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ ఘటనపై తాను ఇప్పటికే జిల్లా అధికారులతో సమీక్షించానని గుర్తుచేశారు. ప్రమాదానికి కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, వారికి కఠిన శిక్ష పడేలా చూడాలని స్పష్టం చేశారు.ఈ కేసులో నిందితులను ఇప్పటికే అరెస్ట్ చేసి జైలుకు పంపినట్టు తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ నరసింహ కిశోర్ వివరించారు. దీనిపై స్పందించిన సీఎం, నిర్లక్ష్యంగా వ్యవహరించి ఒక నిండు ప్రాణాన్ని బలిగొన్న వారికి కఠిన శిక్ష పడేలా బలమైన సెక్షన్లు నమోదు చేయాలని సూచించారు.

# పెద్ది సుదర్శన్‌రెడ్డి కుటుంబానికి కేసీఆర్ పరామర్శ..

**మొదటిపేజీ తరువాయి**



సుదర్శన్ రెడ్డి కుటుంబ సభ్యులకు అందజేశారు. నల్లబెల్లిలోని నివాసానికి చేరుకున్న కేసీఆర్, తొలుత సుదర్శన్‌రెడ్డి చిత్రపటానికి నివాళు లర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులతో మాట్లాడారు. సుదర్శన్‌రెడ్డితో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకుని కేసీఆర్ తీవ్ర భావోద్వేగానికి లోనయ్యారు. సుదర్శన్‌రెడ్డి అత్యంత సాదాసీదా జీవితం గడిపారని, తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన మంచి నేత అని కొనియాడారు. ఆయన మరణం పార్టీకి తీరని లోటని విచారం వ్యక్తం చేశారు.

బీఆర్ఎస్ పార్టీ తరఫున ప్రకటించిన ఆర్థిక సాయంలో భాగంగా సుదర్శన్‌రెడ్డి ఇద్దరు పిల్లల పేరున చెరో రూ.1 కోటి, ఆయన తల్లి అమృతమ్మ సంరక్షణ కోసం రూ.25 లక్షల చెక్కులను కేసీఆర్ అందించారు. పిల్లల చదువులు, భవిష్యత్తుతో పాటు కుటుంబ సంక్షేమ బాధ్యతలను పార్టీ నిరంతరం పర్యవేక్షిస్తుందని స్పష్టం చేశారు. కుటుంబానికి అన్ని విధాలా అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు.

కేసీఆర్ రాక సందర్భంగా నల్లబెల్లికి బీఆర్ఎస్ శ్రేణులు, నాయకులు, అభిమానులు భారీగా తరలివచ్చారు. పెద్ది సుదర్శన్‌రెడ్డి నివాసం వద్ద జనం కిక్కిరిసిపోవడంతో స్వల్ప తోపులాట చోటుచేసుకుంది. దీంతో పోలీసులు రంగప్రవేశం చేసి, పరిస్థితిని అదుపులోకి తెచ్చి కేసీఆర్ కాన్వాయ్‌కు దారి కల్పించారు. కేసీఆర్ వెంట పలువురు పార్టీ సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు ఉన్నారు.

# మమతా బెనర్జీ కారుపై రాళ్ల దాడి

**మొదటిపేజీ తరువాయి**

పోలీసు కస్టడీలో మరణించినట్లు భావిస్తున్న తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) కార్యకర్త బిర్జూ కియోట్ కుటుంబాన్ని పరామర్శించేందుకు మమతా బెనర్జీ వెళుతుండగా ఈ సంఘటన చోటుచేసుకుంది. దోపిడీ ఆరోపణలపై అరెస్టయిన బిర్జూ, పోలీసుల కస్టడీలో మరణించాడు. ఈ నేపథ్యంలో, మమత పర్యటనను వ్యతిరేకిస్తూ స్థానికులు పెద్ద ఎత్తున నిరసనకు దిగారు. ఆమె కారును చుట్టుముట్టి, దానిపై బురద పూశారు. “చోర్ భగావో“ (దొంగను తరిమేయండి) అంటూ నినాదాలు చేశారు.

ఈ దాడిపై మమతా బెనర్జీ తీవ్రంగా స్పందించారు. పోలీసుల సమక్షంలోనే గుర్తుతెలియని వ్యక్తులు తన వాహనంపై రాళ్లతో దాడి చేశారని ఆమె ఆరోపించారు. “కారు అద్దాలు మూసి ఉండటంతో ప్రాణాలతో బయటపడ్డాను. లేదంటే ఆ రాళ్లు తలకు తగిలి నా తల పగిలిపోయేది“ అని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసులు ప్రేక్షకపాత్ర వహించారని, వారు కేవలం అధికార బీజేపీకి మాత్రమే రక్షణ కల్పిస్తున్నారని మండిపడ్డారు. ఆమెతో పాటు ఉన్న లోక్‌సభ ఎంపీ కల్యాణ్ బెనర్జీ, రాజ్యసభ ఎంపీ డోలా సేన్ కూడా అధికారుల వైఫల్యాన్ని విమర్శించారు.ఈ ఘటనను రాష్ట్ర బీజేపీ చీఫ్ సమీక్ భట్టాచార్య ఖండించారు. ఈ దాడితో తమ పార్టీకి ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన పోలీసులను డిమాండ్ చేశారు.అయితే, సీఎం సువేందు అధికారి దీన్ని మమత సృష్టించిన డ్రామాగా అభివర్ణించారు. కస్టడీ మరణాన్ని రాజకీయం చేసేందుకే మమత బలవంతంగా ఆ ప్రాంతానికి వెళ్లారని ఆరోపించారు. మృతుడి కుటుంబ సభ్యులు అధికారుల తీరుపై సంతృప్తి చెందారని, మరణానికి కచ్చితమైన కారణం తెలియాలని మాత్రమే వారు కోరుకుంటున్నారని తెలిపారు. తన పర్యటనతో మమత ప్రజా జీవితానికి ఆటంకం కలిగించారని విమర్శించారు.

ఇటీవలే మమత మేనల్లుడు అభిషేక్ బెనర్జీపై కూడా ఆయన నియోజకవర్గంలో దాడి జరిగిన నేపథ్యంలో, తాజా ఘటనతో రాష్ట్రంలో రాజకీయ ఉద్రిక్తతలు మరింత పెరిగాయి

# నేటితో సర్ ఆఖరు

**హైదరాబాద్ ఆగస్టు 09(పిసిడబ్ల్యూ న్యూస్):**

రాజధాని హైదరాబాద్ నగరంలో ఓటర్ల సంఖ్యలో భారీ మార్పులు చోటుచేసుకోబోతున్నాయి. ప్రస్తుతం జరుగుతున్న ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సర్వే (ా×=) కారణంగా గ్రేటర్ పరిధిలో ఏకంగా 40 లక్షల ఓట్లు జాబితా నుంచి తొలగిపోయే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. రేపటితో ఈ సర్వే కార్యక్రమం ముగియనుండగా, నిన్నటి వరకు ఉన్న సమాచారం ప్రకారం రాజధానిలోని మూడు జిల్లాల పరిధిలో ఉన్న 28 అసెంబ్లీ నియోజకవర్గాల్లో మొత్తం 1.14 కోట్ల మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో దాదాపు మూడో వంతు ఓట్లు రద్దయ్యే సూచనలు కనిపిస్తుండటం తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

ప్రభుత్వ సెలవులు ఉన్నప్పటికీ ఆది, సోమవారాల్లో బూత్ స్థాయి అధికారుల (బీఎల్ఓ) నుంచి ఉన్నతాధికారుల వరకు విధుల్లోనే ఉంటారని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ స్పష్టం చేశారు. ఇప్పటివరకు ఎన్యుమరేషన్ ఫారాలను సమర్పించని ఓటర్లు ఎవరైనా ఉంటే వెంటనే అందజేయాలని ఆయన సూచించారు. క్షేత్రస్థాయిలో సర్వే పూర్తి చేసి, ఈ నెల 17న ముసాయిదా ఓటరు జాబితాను ప్రకటించేందుకు అధికారులు వేగంగా ఏర్పాట్లు చేస్తున్నారు.

**సనత్‌నగర్‌లో సగానికి పైగా ఓట్లు రద్దు!**

ఓట్ల తొలగింపు ప్రభావం దాదాపు అన్ని నియోజకవర్గాల్లో ఉన్నప్పటికీ, కొన్ని ప్రాంతాల్లో ఇది అత్యధికంగా ఉంది. ముఖ్యంగా సనత్‌నగర్ నియోజకవర్గంలో మొత్తం 2,54,030 ఓట్లు ఉండగా, వాటిలో ఏకంగా 1.16 లక్షల ఓట్లు (45.68%) రద్దయ్యే అవకాశం ఉందని అంచనా. అదేవిధంగా జూబ్లీహిల్స్‌లో 44.21%, ఎల్బీనగర్‌లో 42.19%, ఉప్పల్‌లో 40.05%, మహేశ్వరంలో 40.03% ఓట్లు జాబితా నుంచి తొలగిపోవచ్చని అధికారులు చెబుతున్నారు. అత్యల్పంగా ఇబ్రహీంపట్నంలో 21.43% ఓట్లు రద్దయ్యే అవకాశం ఉంది. రాబోయే రెండు రోజుల్లో ఈ సంఖ్యల్లో స్వల్ప మార్పులు మాత్రమే ఉండొచ్చని భావిస్తున్నారు.


**ఓట్ల తొలగింపునకు కారణాలేంటి?**

దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి ఉపాధి, ఇతర అవసరాల కోసం ప్రతిరోజూ వేలాది మంది హైదరాబాద్‌కు వలస వస్తుంటారు. ఇక్కడే స్థిరపడి ఓటరుగా నమోదు చేసుకుంటారు. అయితే, ప్రస్తుతం దేశవ్యాప్తంగా ఓటరు సర్వే జరుగుతున్న నేపథ్యంలో.. సొంత ఊరితో పాటు హైదరాబాద్‌లోనూ ఓటు హక్కు ఉన్నవారు తమ ఓటును సొంతూరిలోనే కొనసాగించేందుకు ప్రాధాన్యం ఇస్తున్నారు. దీంతో నగరంలో ఎన్యుమరేషన్ ఫారాలను చాలామంది అధికారులకు తిరిగి ఇవ్వలేదని తెలుస్తోంది. ఇదే ఓట్ల సంఖ్య భారీగా తగ్గడానికి ప్రధాన కారణంగా కనిపిస్తోంది.

మరోవైపు కొందరు అధికారుల నిర్లక్ష్యం కారణంగా తమకు ఇప్పటికీ ఎన్యుమరేషన్ ఫారాలు అందలేదని లక్షలాది మంది ఓటర్లు ఆరోపిస్తున్నారు. ఇలాంటి వారంతా ఆన్‌లైన్ ద్వారా తమ వివరాలను నమోదు చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. సోమవారం గడువు ముగిసిన తర్వాత తుది లెక్కలు తేలనుండగా, ఆగస్టు 17న వెలువడనున్న ముసాయిదా జాబితాపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.

# బస్సులారీ ఢీ.. 35 మందికి గాయాలు!

**పామిడి మండలంలో ఘోర రోడ్డు ప్రమాదం**
**ఇద్దరు డ్రైవర్లకు తీవ్ర గాయాలు.. 15 మంది పరిస్థితి విషమం**
**బ్రిడ్జిపై నుంచి కిందకు పడిన వాహనాలు**



**పామిడి, ఆగస్టు 09(పిసిడబ్ల్యూ న్యూస్):** పామిడి మండలంలోని పొగరూరు గ్రామ సమీపంలో 44వ జాతీయ రహదారిపై ఆదివారం వేకువజామున ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ప్రైవేట్ బస్సు, ఐచర్ లారీ ఢీకొనడంతో అదుపుతప్పి బ్రిడ్జిపై నుంచి కిందకు పడిపోయాయి. ఈ ప్రమాదంలో బస్సులో ప్రయాణిస్తున్న 35 మంది ప్రయాణికులు గాయపడగా.. వారిలో 15 మంది పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం.

హైదరాబాద్ నుంచి బెంగళూరుకు సుమారు 35 మంది ప్రయాణికులతో వెళ్తున్న ప్రైవేట్ బస్సు ఆదివారం తెల్లవారుజామున 4 గంటల సమయంలో పొగరూరు సమీపంలోని 44వ జాతీయ రహదారిపైకి చేరుకుంది. అదే సమయంలో వచ్చిన ఐచర్ లారీని బస్సు ఢీకొట్టింది. దీంతో రెండు వాహనాలు అదుపుతప్పి బ్రిడ్జిపై నుంచి కిందకు పడిపోయాయి. ప్రమాదం జరిగిన వెంటనే బస్సులోని ప్రయాణికులు భయాందోళనకు గురై కేకలు వేయడంతో పరిసర ప్రాంతాల్లో కలకలం రేగింది.

**క్షతగాత్రులను ఆసుపత్రికి తరలింపు**

సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకున్నారు. స్థానికుల సహకారంతో బస్సులో చిక్కుకున్న క్షతగాత్రులను బయటకు తీసి పామిడి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మొత్తం 35 మంది ప్రయాణికులకు చికిత్స అందించగా.. 15 మంది పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం జిల్లా కేంద్రంలోని సర్వజన ఆసుపత్రికి తరలించినట్లు తెలిసింది.

**క్యాబిన్‌లో చిక్కుకున్న డ్రైవర్లు**

ప్రమాద తీవ్రతకు రెండు వాహనాల క్యాబిన్లు పూర్తిగా దెబ్బతిన్నాయి. ఇద్దరు డ్రైవర్లు క్యాబిన్లలో ఇరుక్కుపోవడంతో పోలీసులు, సహాయక సిబ్బంది గ్యాస్ కట్టర్ల సాయంతో వాహన భాగాలను తొలగించి వారిని బయటకు తీశారు. తీవ్రంగా గాయపడిన ఇద్దరు డ్రైవర్లను కూడా మెరుగైన చికిత్స కోసం జిల్లా కేంద్రంలోని సర్వజన ఆసుపత్రికి తరలించారు.

**నిద్రమత్తే కారణమా?**

అతివేగంగా ప్రయాణించడం, డ్రైవర్లు నిద్రమత్తులోకి వెళ్లడం వల్లే ప్రమాదం జరిగి ఉండవచ్చని ప్రాథమికంగా తెలుస్తోంది. అయితే ప్రమాదానికి అసలు కారణాలపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. అదృష్టవశాత్తూ ప్రమాదంలో ఎవరూ మృతి చెందలేదని, క్షతగాత్రులందరికీ వైద్య చికిత్స అందుతున్నట్లు సమాచారం. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు

# స్వాతంత్ర్య పోరాటానికి ‘క్విట్ ఇండియా‘ కొత్త శక్తినిచ్చింది

**మొదటిపేజీ తరువాయి**

మన స్వాతంత్ర్య పోరాటానికి నూతన ఉత్తేజాన్ని ఇచ్చింది. వలస పాలన నుంచి విముక్తి పొందాలన్న మన ప్రజల అచంచల సంకల్పాన్ని ఇది ప్రతిబింబించింది. ఈ ఉద్యమంలో పాల్గొన్న వారందరినీ స్మరించుకుంటున్నాను. వారి ధైర్యం ప్రతి భారతీయుడికి ఎప్పటికీ స్ఫూర్తిదాయకమే“ అని మోదీ తన సందేశంలో తెలిపారు.కేంద్ర హోంమంత్రి అమిత్ షా కూడా క్విట్ ఇండియా ఉద్యమకారులకు నివాళులర్పించారు. ఈ ఉద్యమం దేశప్రజలందరినీ ఏకతాటిపైకి తెచ్చిందని, ‘డూ ఆర్ డై‘ (చేయండి లేదా చావండి) అనే సంకల్పాన్ని, అద్వితీయమైన ధైర్యాన్ని వారిలో నింపిందని ఆయన గుర్తు చేసుకున్నారు. జాతి ప్రయోజనాలకు ప్రథమ స్థానం ఇస్తూ, స్వదేశీని ప్రోత్సహిస్తూ ఆత్మనిర్భర్, వికసిత భారత్ లక్ష్యాల కోసం పనిచేయడానికి ఈ రోజు స్ఫూర్తినివ్వాలని ఆయన పిలుపునిచ్చారు. ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ సైతం ఉద్యమకారుల ధైర్యాన్ని, త్యాగాలను స్మరించుకున్నారు. ‘డూ ఆర్ డై‘ నినాదంతో సమరయోధులు జాతీయ చైతన్యాన్ని రగిలించి స్వాతంత్ర్య పోరాటానికి ఒక నిర్ణయాత్మక దిశను చూపారని ఆయన పేర్కొన్నారు. 1942 ఆగస్టు 8న బొంబాయిలో అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ‘క్విట్ ఇండియా‘ తీర్మానాన్ని ఆమోదించిన తర్వాత ఈ ఉద్యమం ప్రారంభమైంది. అప్పుడు మహాత్మా గాంధీ ‘డూ ఆర్ డై‘ అనే చారిత్రాత్మక పిలుపునిచ్చారు. బ్రిటిష్ పాలన అంతం కావాలని డిమాండ్ చేశారు. బ్రిటిష్ ప్రభుత్వం కఠినంగా అణిచివేసినప్పటికీ, దేశవ్యాప్తంగా నిరసనలు, సమ్మెలు వెల్లువెత్తాయి. భారత స్వాతంత్ర్య పోరాట తుది దశలో ఇది ఒక మహోద్యమంగా నిలిచింది.

# క్షేత్రస్థాయిలో పర్యటించాలి

**మంత్రులకు లోకేశ్ కీలక ఆదేశాలు**

**అమరావతి ఆగస్టు 09(పిసిడబ్ల్యూ న్యూస్):**

తెలుగుదేశం పార్టీ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ‘ఇంటింటికీ తెలుగుదేశం 2 ఏళ్ల నమ్మకం‘ కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోంది. కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలనలో సాధించిన ప్రగతిని, సంక్షేమ ఫలాలను ప్రజలకు నేరుగా వివరించే ఈ కార్యక్రమం ఆదివారం నాటికి 14వ రోజుకు చేరుకుంది. గడిచిన 14 రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా పార్టీ శ్రేణులు 40.74 లక్షలకు పైగా కుటుంబాలను నేరుగా కలుసుకుని రికార్డు సృష్టించాయి.కూటమి ప్రభుత్వ పాలనపై ప్రజల నుంచి వస్తున్న అపూర్వ స్పందనతో ఈ కార్యక్రమం పండుగ వాతావరణంలో సాగుతోంది. ఇందులో భాగంగా ఆదివారం ఒక్కరోజే రాష్ట్రవ్యాప్తంగా 3.53 లక్షల ఇళ్లను టీడీపీ నాయకులు, కార్యకర్తలు సందర్శించారు. ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన ‘సూపర్ సిక్స్‘ హామీల అమలు తీరును, ఇతర సంక్షేమ పథకాల ద్వారా పేదలకు అందుతున్న ప్రయోజనాలను ప్రతి కుటుంబానికి వివరిస్తున్నారు.

ఈ కార్యక్రమ పురోగతిపై టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేశ్ ప్రత్యేక దృష్టి సారించారు. కార్యక్రమాన్ని మరింత సమర్థవంతంగా క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లేందుకు ఆయన పార్టీ శ్రేణులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా, జిల్లాల ఇన్‌ఛార్జ్ మంత్రులు తమకు కేటాయించిన ప్రాంతాల్లో తప్పనిసరిగా పర్యటించాలని, ప్రజలతో మమేకమై ప్రభుత్వ విజయాలను వివరించాలని స్పష్టం చేశారు. క్లస్టర్, మండల స్థాయి నాయకులను ఫోకస్ బూత్‌లకు అనుసంధానించి, సమన్వయంతో పనిచేయాలని దిశానిర్దేశం చేశారు.మంత్రులు, ఎమ్మెల్యేల నుంచి గ్రామ స్థాయి కార్యకర్తల వరకు ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో సమష్టిగా పాల్గొంటున్నారని, ప్రజల నుంచి అద్భుతమైన స్పందన వస్తోందని పార్టీ వర్గాలు తెలిపాయి. ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వంపై ప్రజల్లో ఉన్న నమ్మకాన్ని మరింత పటిష్ఠం చేయాలని టీడీపీ భావిస్తోంది.

# బీసీలకు కాంగ్రెస్ ప్రభుత్వంలోనే తగిన గుర్తింపు: మేరు సంఘం రాష్ట్ర చైర్మన్ సంగ వెంకట్రాజం

**• మేరు సంఘం రాష్ట్ర చైర్మన్ సంగ వెంకట్రాజంకు ఘన సన్మానం**





**వరంగల్, ఆగస్టు 09(పిసిడబ్ల్యూ న్యూస్):** సామాజిక న్యాయ వేదిక రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో వరంగల్‌లో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో మేరు సంఘం రాష్ట్ర చైర్మన్ సంగ వెంకట్రాజంతో పాటు ప్రముఖ మహిళా నాయకురాళ్లను ఘనంగా సన్మానించారు. సామాజిక న్యాయ వేదిక రాష్ట్ర ప్రధాన సలహాదారు కొమ్మినేని భూపాల్ రావు పటేల్ అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించారు. సమావేశంలో పాల్గొన్న వరంగల్ జిల్లా అధ్యక్షుడు యాతం శెట్టి రాజేందర్, గౌరవ అధ్యక్షుడు సామల సుధాకర్, ప్రధాన కార్యదర్శి, పెరిక సంఘం జిల్లా అధ్యక్షుడు అచ్చ వినోద్ కుమార్, నాయకులు సుధీర్, మురళీ, రాయబారపు సంతోష్ తదితరులు చైర్మన్ సంగ వెంకట్రాజంతో పాటు మహిళా నాయకురాళ్లు పబ్బ ఉమా రాజేందర్ గౌడ్, రేపల్లె స్వర్ణ, ఐత స్వరూప, జోడుముంతల సుమలతలను శాలువాలు కప్పి, పూలబొకేలు అందించి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీత, మేరు సంఘం రాష్ట్ర చైర్మన్ సంగ వెంకట్రాజం మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ కులాలకు పెద్దపీట వేస్తోందని, సామాజిక న్యాయం చేకూరేలా ప్రతి కులానికి చైర్మన్ పదవులు ఇచ్చి గౌరవిస్తుండటం పట్ల హర్షం వ్యక్తం చేశారు. బీసీల సమగ్ర అభివృద్ధి కోసం ప్రభుత్వం నిరంతరం పాటుపడుతోందని పేర్కొన్నారు. **మహిళా జనాభా దామాషా ప్రకారం పదవులు, నిధులు కేటాయించాలి** సన్మానం అందుకున్న మహిళా నాయకురాళ్లు మాట్లాడుతూ... రాష్ట్రస్థాయి చైర్మన్ పదవుల్లో మహిళలకు కూడా తగిన ప్రాతినిధ్యం కల్పించాలని, జనాభా దామాషా ప్రకారం ప్రత్యేక నిధులు కేటాయించి మహిళా సాధికారతకు కృషి చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సామాజిక న్యాయ వేదిక రాష్ట్ర అధ్యక్షుడు యేషబోయిన సాంబయ్య యాదవ్, రాష్ట్ర ప్రధాన సలహాదారు కొమ్మినేని భూపాల్ రావు పటేల్, లంబాడా న్యాయ వేదిక రాష్ట్ర అధ్యక్షుడు దేవా నాయక్, ములుగు జిల్లా అధ్యక్షుడు బాణాల ప్రభాకర్ రావు, భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు ఆకుల సుభాష్ ముదిరాజ్, యూత్ అధ్యక్షుడు కందకట్ల కృష్ణతో పాటు వివిధ సామాజిక, మహిళా సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆదివాసీలను అడవికి దూరం చేసే కుట్ర చేస్తున్న మోడీ ప్రభుత్వం

**జూపాక శ్రీనివాస్ సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ ప్రజాపంథా కరీంనగర్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి**



**కరీంనగర్ జిల్లా ఆగస్టు 09(పిసిడబ్ల్యూ న్యూస్):** ఆగస్టు 9 నాడు ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా గోదావరిఖని కార్యాలయంలో ఆదివాసీ దినోత్సవ సభ జరిగింది, ఆదివాసీల హక్కులను పరిరక్షించడంతో పాటు, రాజ్యాంగం కల్పించిన హక్కులను పూర్తిస్థాయిలో అమలు చేయాలని, జల్‌జంగల్‌జమీన్‌పై ఆదివాసీల హక్కులను కాపాడాలని సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ ప్రజాపంథా కరీంనగర్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్ డిమాండ్ చేశారు, భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి దశాబ్దాలు గడిచినా ఆదివాసీ సమాజం ఇప్పటికీ భూమి, అటవీ హక్కులు, విద్య, వైద్యం, ఉపాధి, తాగునీరు, రహదారులు వంటి అనేక సమస్యలను ఎదుర్కొంటోంది. అభివృద్ధి పేరుతో గనులు, పరిశ్రమలు, ప్రాజెక్టుల కోసం ఆదివాసీల భూములను తీసుకోవడం వల్ల అనేక కుటుంబాలు తమ జీవనాధారాన్ని కోల్పోతున్నాయి. ఆదివాసీల సంప్రదాయ హక్కులను గుర్తించి అటవీ హక్కుల చట్టం2006ను సమర్థవంతంగా అమలు చేయాలి. అర్హులైన ప్రతి ఆదివాసీ కుటుంబానికి వ్యక్తిగత, సామూహిక అటవీ హక్కుల పట్టాలు ఇవ్వాలి. పోడు సాగుదారులసమస్యలను పరిష్కరించి, వారి సాగు భూములకు హక్కులు కల్పించాలి. ఆదివాసీల అనుమతి, గ్రామసభ నిర్ణయాలను పక్కన పెట్టి వారి భూములను ఇతర అవసరాలకు బదలాయించకుండా ఆదివాసీ ప్రాంతాల్లో నాణ్యమైన ప్రభుత్వ విద్య, హాస్టళు ,, వైద్య సదుపాయాలు, తాగునీరు, రహదారులు, విద్యుత్ వంటి మౌలిక సదుపాయాలను మెరుగుపరచాలి. అటవీ ఉత్పత్తులకు గిట్టుబాటు ధర కల్పించి, మధ్యవర్తుల దోపిడీని అరికట్టాలి. ఆదివాసీ యువతకు ఉపాధి, నైపుణ్య శిక్షణ, ఉన్నత విద్యలో మరిన్ని అవకాశాలు కల్పించాలి. గనులు, ప్రాజెక్టులు, పరిశ్రమల కారణంగా నిర్వాసితులయ్యే ఆదివాసీలకు న్యాయమైన పరిహారం, భూమి, పునరావాసం, ఉపాధి కల్పించిన తర్వాతే అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టాలి. ఆదివాసీ భాషలు, సంస్కృతి, సంప్రదాయాలు జీవన విధానాన్ని పరిరక్షించాలి. మా ప్రధాన డిమాండ్లుజల్ జంగల్ జమీన్‌పై ఆదివాసీల హక్కులను కాపాడాలి. అర్హులైన ప్రతి ఆదివాసీ కుటుంబానికి అటవీ హక్కుల పట్టాలు ఇవ్వాలి. పోడుసాగుదారులపై వేధింపులు, అక్రమ కేసులు నిలిపివేయాలి. గిరిజన ప్రాంతాల్లో విద్య, వైద్యం, తాగునీరు, రహదారులు వంటి మౌలిక సదుపాయాలుకల్పించాలిఆదివాసీ యువతకు విద్య, ఉపాధి అవకాశాలు పెంచాలి. ఆదివాసీల హక్కుల కోసం ఐక్యంగా నిలుద్దాంజల్‌జంగల్‌జమీన్‌ను కాపాడుకుందాం అని పిలుపునిచ్చారు. ఇంకా ఈ సభలో మీ మాస్ లైన్ ప్రజాపంథా పెద్దపెల్లి డివిజన్ కార్యదర్శి తోకల రమేష్, జిల్లా నాయకులు మార్త రాములు, గొల్లపల్లి చంద్రయ్య, కోడిపుంజుల లక్ష్మి, మార్త రాద, కలవల రాయమల్లు బత్తుల రాజన్న , శనగరపు రామస్వామి, సునీత, ఉడిగమ్మ పాల్గొన్నారు.

# యువ కవి సమ్మేళనంలో పాల్గొన్న నగర మేయర్ కొలగాని శ్రీనివాస్

**గంజాయి, డ్రగ్స్‌పై యువత అక్షర యుద్ధం ప్రారంభించాలి: మేయర్**





**కరీంనగర్ టౌన్ ఆగస్టు 09(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ నగరంలోని ఫిల్మ్ భవన్‌లో తెలంగాణ రచయితల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన యువ కవి సమ్మేళనం కార్యక్రమానికి నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, తెలంగాణ రచయితల సంఘానికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. కరీంనగర్ సాహిత్య చరిత్రలో తొలిసారిగా యువ కవులందరినీ ఒకే వేదికపైకి తీసుకువచ్చి ఫిల్మ్ భవన్ వేదికగా ఈ యువ కవి సమ్మేళనం నిర్వహించడం చారిత్రాత్మక ఘట్టమని అన్నారు. కేవలం కవిత్వానికే పరిమితం కాకుండా, నేటి సమాజాన్ని పట్టి పీడిస్తున్న గంజాయి, డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాల వ్యసనాలకు వ్యతిరేకంగా "యుద్ధం మొదలైంది" అనే అంశాన్ని ఎంచుకోవడం యువ కవుల సామాజిక బాధ్యతకు నిదర్శనమని పేర్కొన్నారు. యువతను ఉద్దేశించి మేయర్ మాట్లాడుతూ, "నేను ఈ రోజు మీ ముందుకు ఒక మేయర్‌గా మాత్రమే రాలేదు, మీ మంచి కోరుకునే కుటుంబ సభ్యుడిగా వచ్చాను. నేటి యువత అనంతమైన శక్తిసామర్థ్యాలకు మారుపేరు. అయితే కొందరు స్నేహితుల ఒత్తిడి, క్షణికావేశం లేదా ఇతర కారణాలతో గంజాయి, డ్రగ్స్ వంటి వ్యసనాలకు బానిసలవుతున్నారు. ఒకసారి ఈ మత్తు రక్కసి కోరల్లో చిక్కుకుంటే, అది కేవలం శరీరాన్నే కాదు, బంగారు భవిష్యత్తును, తల్లిదండ్రుల ఆశలను కూడా దహనం చేస్తుంది" అని ఆవేదన వ్యక్తం చేశారు. మాదకద్రవ్యాలు కలిగించే మత్తు తాత్కాలికమైనదైనా, అవి మిగిల్చే నష్టం శాశ్వతమని అన్నారు. డ్రగ్ మాఫియా యువతను దారి మళ్లించి దేశ భవిష్యత్తును నాశనం చేయాలని ప్రయత్నిస్తోందని, అందుకే కరీంనగర్ నగరపాలక సంస్థ, పోలీసు యంత్రాంగం సంయుక్తంగా కఠిన చర్యలు తీసుకుంటున్నాయని తెలిపారు. అయితే కేవలం చట్టాల వల్ల మాత్రమే మార్పు రాదని, సమాజంలో ముఖ్యంగా యువతలో చైతన్యం పెరగాల్సిన అవసరం ఉందన్నారు. కవుల పాత్రను ప్రస్తావిస్తూ, "కత్తి కంటే కలం గొప్పది. ఒక కవి రాసే అక్షరం అనేక మంది యువత గుండెల్లో స్ఫూర్తిని నింపగలదు. మీరు రాసే కవితలు కేవలం అక్షరాలు కాదు, సమాజాన్ని మేల్కొలిపే అస్త్రాలు. ఈ మత్తు రక్కసిపై సాగుతున్న అక్షర యుద్ధంలో మీరే మా సైనికులు. మీ కలాలు గర్జించాలి, మీ పదాలు యువతను సరైన దారిలో నడిపించే కరదీపికలు కావాలి" అని పిలుపునిచ్చారు. యువత తమ శక్తిని చదువు, క్రీడలు, కళలు, విజ్ఞానం, ఉపాధి, మరియు కెరీర్ నిర్మాణంపై కేంద్రీకరించాలని సూచించారు. డ్రగ్స్ లేని కరీంనగర్ నిర్మాణం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. ఈ యువ కవి సమ్మేళనం ద్వారా ప్రారంభమైన చైతన్య యుద్ధం సమాజంలో విస్తృత మార్పుకు దారితీయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రచయితల సంఘం అధ్యక్షులు కొత్త అనిల్ కుమార్, కార్యదర్శి దొమ్మాటి శంకర్, కందూరి వెంకటేశ్వర్లు, కె ఎస్ అనంతా చార్య, బి వి ఎన్ స్వామి, నీలగిరి అనిత, సాయి చరణ్, యువ కవులు, సాహితీవేత్తలు, విద్యార్థులు, మరియు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## సూపర్‌స్టార్ మహేష్ బాబు పుట్టినరోజున
# అన్నదానం, పండ్ల పంపిణీ




**హనుమకొండ, ఆగస్టు 09(పిసిడబ్ల్యూ న్యూస్):** సూపర్‌స్టార్ మహేష్ బాబు జన్మదిన వేడుకలను పురస్కరించుకుని ఆయన అభిమానులు పెద్దమ్మగడ్డలోని 'స్వయంకృషి వృద్ధాశ్రమం'లో ఘనంగా సేవా కార్యక్రమాలు నిర్వహించారు. వాడిచర్ల ప్రసాద్, ఉప్పుల అనిల్, కాలేరు బాలకృష్ణ, నితిన్‌ల ఆధ్వర్యంలో ఆశ్రమంలోని వృద్ధులకు అన్నదానం చేసి, పండ్లు, పాలు, గ్రుడ్లు, బ్రెడ్‌లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు బొజ్జ భాను హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూపర్ స్టార్ "మహేష్ బాబు తెరపైనే కాకుండా నిజ జీవితంలోనూ రియల్ హీరో. ఇప్పటివరకు ఏడు వేలకు (7,000) పైగా చిన్నపిల్లలకు ఉచితంగా గుండె ఆపరేషన్లు చేయించి, ఎన్నో కుటుంబాల్లో వెలుగులు నింపిన దేవుడు మహేష్ బాబు. "ఆయన చూపిన సేవా బాటలోనే అభిమానులమంతా నడుస్తూ, ప్రతీ ఏటా ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం సంతోషంగా ఉందని బొజ్జ భాను పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు దేవర సమ్మయ్య, రాచర్ల శ్రీను, మంద రామకృష్ణ, భూక్యా లింగన్న, చిట్యాల బిక్షపతి, బత్తిన ప్రదీప్ గౌడ్, వాసం శివస్వరూప్, బదనపురం సంపత్, దాసరి రమేష్, అంబటిరాజు, అంబటి క్రాంతి, వాలుగుల్ల వరుణ్, బొజ్జ లక్కీ, కత్తి మహిపాల్, బొజ్జ మహేందర్ తో పాటు పెద్ద సంఖ్యలో మహేష్ బాబు అభిమానులు పాల్గొన్నారు.

# సూపర్ స్టార్ మహేష్ బాబు పుట్టినరోజు వేడుకలు: పేదలకు పండ్లు, పాలు, గ్రుడ్ల పంపిణీ




**దామెర, ఆగస్టు 09(పిసిడబ్ల్యూ న్యూస్):** టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ బాబు జన్మదినాన్ని పురస్కరించుకుని కృష్ణ & మహేష్ బాబు – జై కృష్ణ యువసేన ఆధ్వర్యంలో ఆదివారం ఊరుగొండ మరియు దుర్గంపేట గ్రామాల్లోని పేద ప్రజలకు పండ్లు, పాలు, గ్రుడ్లు మరియు బ్రెడ్లను ఘనంగా పంపిణీ చేశారు. జై కృష్ణ యువసేన జిల్లా ఉపాధ్యక్షులు గడ్డం వేణుగోపాల్, దామెర మండల అధ్యక్షుడు గడ్డం కార్తీక్ ల పర్యవేక్షణలో ఈ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సేవా కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు బొజ్జ భాను ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..."సూపర్ స్టార్ మహేష్ బాబు కేవలం వెండితెర పైనే కాకుండా రియల్ లైఫ్‌లోనూ వేలాది కుటుంబాల్లో వెలుగులు నింపిన మహోన్నత వ్యక్తి. ఇప్పటివరకు 7,000 మందికి పైగా చిన్న పిల్లలకు ఉచితంగా గుండె ఆపరేషన్లు చేయించి, వారి ప్రాణాలను కాపాడిన నిజమైన 'రియల్ హీరో' మహేష్ బాబు" అని కొనియాడారు. సమాజ సేవలో మహేష్ బాబు చూపిస్తున్న మార్గం అందరికీ ఆదర్శనీయమని, ఆయన ఆయురారోగ్యాలతో మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జై కృష్ణ యువసేన నాయకులు, మహేష్ బాబు అభిమానులు భూక్యా లింగాన్న, ఆఖేలి సునిల్, కోల నవీన్, నూకల రవీందర్, గుజ్జేలి కరుణాకర్, నూకల కభాలి, కరక్కటం మురళి, రవి, మసన, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## అక్షర యోధుడు సాంబశివారెడ్డికి
# భావోద్వేగ నివాళి

- **విద్యార్థుల భవిష్యత్తుకు వెలుగులు పంచిన మహోన్నత మూర్తి**
- **వేలాది మంది జీవితాల్లో విద్యా వెలుగులు నింపిన 'నిర్మల హృదయం' నిశ్శబ్దమైంది**
- **రాజ్యాంగ పరిరక్షణ వేదిక వ్యవస్థాపకులు, జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాధిక్ అలీ**





**ఖమ్మం ప్రతినిధి, ఆగస్టు 9 (పిసిడబ్ల్యూ న్యూస్) :** దశాబ్దాల కాలంగా విద్యా నవజగత్తులో వేలాది మంది విద్యార్థుల భవిష్యత్తుకు దిశానిర్దేశం చేస్తూ, జ్ఞాన దీపాలను వెలిగించిన మార్గదర్శి, నిర్మల హృదయ్ విద్యాసంస్థల అధినేత వంగా సాంబశివారెడ్డి ఆకస్మిక నిష్క్రమణ విద్యా రంగాన్ని తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. ఆయన భౌతికకాయాన్ని రాజ్యాంగ పరిరక్షణ వేదిక వ్యవస్థాపకులు, జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాధిక్ అలీ ఆదివారం సందర్శించి, పూలమాలలు వేసి భావోద్వేగభరితంగా అశ్రునయనాలతో ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా సాధిక్ అలీ మాట్లాడుతూ... సాంబశివారెడ్డి కేవలం ఒక పాఠశాల కరస్పాండెంట్‌గా మాత్రమే కాకుండా, క్రమశిక్షణ, ఉన్నత మానవీయ విలువలతో కూడిన విద్యాబోధననందిస్తూ ఎంతోమంది విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దిన అక్షర శిల్పి అని కొనియాడారు. విద్యార్థుల ఉజ్జ్వల భవిష్యత్తు కోసమే తన జీవితాన్ని ధారపోసిన ఆయన సేవలు అనితర సాధ్యమని, ఆయన ఆకస్మిక మృతి విద్యా రంగానికి పూడ్చలేని తీరని లోటని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. విద్యారంగంలో ఆయన వదిలివెళ్లిన అడుగుజాడలు, అంకితభావం సదా స్మరణీయమని అన్నారు. సాంబశివారెడ్డి భౌతికకాయం వద్ద ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. సాంబశివారెడ్డికి నివాళులర్పించేందుకు పలువురు ప్రముఖులు, విద్యావేత్తలు, బంధుమిత్రులు, ఆయన వద్ద విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కన్నీటి నివాళులు అర్పించారు.

# వైఎంసీఏ క్రీడా విజేతలకు బహుమతుల ప్రదానం





**హైదరాబాద్, ఆగస్టు 09(పిసిడబ్ల్యూ న్యూస్):** వైఎంసీఏ గ్రేటర్ హైదరాబాద్ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు నిర్వహించిన 26వ వార్షిక 'కార్గిల్ విక్టరీ స్పోర్ట్స్ ఫెస్టివల్ -2026' క్రీడా విజేతలకు సిఎస్ఐ వెస్లీ చర్చి ప్రెస్బిటర్ ఇన్చార్జ్ రెవ. డాక్టర్ టి. భాస్కర్ బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో విద్యార్థులకు ఖోఖో, బాస్కెట్బాల్, వాలీబాల్, కబడ్డి, తదితర క్రీడల్లో పోటీలు నిర్వహించారు. విద్యార్థుళు చదువుతో పాటు క్రీడల్లో ఉత్తమ ప్రతిభ చూపడం ద్వారా ఉజ్వల భవిష్యత్ ఉంటుందని అన్నారు. విద్యార్థులు చదువుపై ఎంత శ్రద్ధ వహిస్తారో అదే స్థాయిలో క్రీడలపైనా ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వైఎంసీఏ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు డాక్టర్ పి.జోనథన్ ధర్మరాజు, ఉపాధ్యక్షుడు జిఎం దీన్ దయాల్, బోర్డు సలహాదారు బిజె వినయస్వరూప్, కో ఆర్డినేటర్ బి. ఇమ్మాన్యుయేల్, ప్రధానకార్యదర్శి ప్రిస్ట్ గైస్, భవాని, తదితరులు పాల్గొని విజేతలైన క్రీడాకారులను అభినందించారు.

# చెప్పల్ బజార్‌లో బుజిలి మహాంకాళి అమ్మవారి విగ్రహా ప్రతిష్ఠాపన






**కాచిగూడ, ఆగస్టు 09(పిసిడబ్ల్యూ న్యూస్):** బోనాల వేడుకల సందర్భంగా ఆదివారం కాచిగూడ, చెప్పల్ బజార్ లో బుజ్జిలి మహాంకాళి అమ్మవారి విగ్రహాన్ని యంగ్ మెన్ అసోసియేషన్ బోనాల వేడుకల నిర్వహకులు లడ్డూ యాదవ్ ఆధ్వర్యంలో ప్రతిష్టించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సికింద్రాబాద్ లోని ఉజ్జయిని మహాంకాళి అమ్మవారి ఆలయం నుంచి అమ్మవారి విగ్రహాన్ని ఊరేగింపుగా తీసుకువచ్చి ఇక్కడ ప్రతిష్టించారు. మూడు రోజులు బోనాల వేడుకల అనంతరం తిరిగి అమ్మవారి విగ్రహాన్ని సికింద్రాబాద్ ఉజ్జని మహాంకాళి అమ్మవారి ఆలయానికి తీసుకువెళ్తారు. ఈ సందర్భంగా పలహారం బండి ఊరేగింపును అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. 10వ తేదీన సోమవారం అమ్మవారి రథోత్సవం ఉంటుంది. చిట్టబోయిన వినోద్ యాదవ్, నందు, సత్యనారాయణ, తదితరులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

# వండర్ బుక్ ఆఫ్ రికార్డ్ సాధించిన కానిస్టేబుల్ సుధాకర్

**హైదరాబాద్, ఆగస్టు 09(పిసిడబ్ల్యూ న్యూస్):** 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని జీవీఆర్ కరాటే అకాడమి ఆధ్వర్యంలో నారాయణగూడ లోని డాక్టర్ జిఎస్ మెల్కోటే పార్కులో ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో కానిస్టేబుల్ వి.సుధాకర్ కరాటేలో అద్భుతమైన ప్రదర్శన ఇచ్చి వండర్ బుక్ ఆఫ్ రికార్డ్ చేశారు. నిర్ణీత సమయం 8 నిమిషాల్లో పూర్తి చేయాల్సిన ప్రదర్శనను కేవలం 3 నిమిషాల 26 సెకల్లలో 80 షాబాద్ టైల్స్ ను 9 కరాటే టెక్నిక్స్ తో బ్రేక్ చేసి ప్రపంచ రికార్డ్ నెలకొల్పారు. సుధాకర్ కు వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ఇంటర్నేషనల్ ఇండియా చీఫ్ కో-ఆర్డినేటర్ బింగి నరేందర్ గౌడ్ రికార్డ్స్ సర్టిఫికెట్స్ మెడల్స్ ను అందజేశారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జి. మహాలక్ష్మీ రామన్ గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నేత రామన్ గౌడ్, జీవీఆర్ కరాటే అకాడమీ డైరెక్టర్ డాక్టర్ జిఎస్ గోపాల్ రెడ్డి, డాక్టర్ కృష్ణా రెడ్డి, నర్సింగ్ రావు, కరీమ్, అమృతరెడ్డి, గణ సంతోషిణి రెడ్డి, రాజు, అవిఘ్న వెంకటరెడ్డి, మెల్కోటే పార్కు వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బూషన్ రావు, భరత్వాజ్, అభిషేక్ రెడ్డి, జైస్వాల్, జెక్కి హసన్, అర్యన్ కిషన్, రఘు, నర్సింగ్, తదితరులు పాల్గొన్నారు.



# బీజేపీ జిల్లా అధ్యక్షులు సాయిని మల్లేశంను ఘనంగా సన్మానించిన రాంనగర్ మార్క్ ఫెడ్ అసోసియేషన్...

**కరీంనగర్ జిల్లా ఆగస్టు 09 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ పట్టణం రామ్‌నగర్ మార్క్‌ఫెడ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం రోజున భారతీయ జనతా పార్టీ కరీంనగర్ జిల్లా శాఖ నూతన అధ్యక్షులుగా నియమితులైన సాయిని మల్లేశంను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రముఖులు సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని సాయిని మల్లేశం కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామ్‌నగర్ మార్క్‌ఫెడ్ అసోసియేషన్ అధ్యక్షుడు ప్రమోద్ రావు, ప్రధాన కార్యదర్శి గిరి నరేందర్, అధిరెడ్డి వెంకటేశం, రవీందర్ , అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. అలాగే కరీంనగర్ పట్టణంలో పలు ప్రాంతాల్లో పలు అసోసియేషన్ల బాధ్యులు, బిజెపి నాయకులు జిల్లా



అధ్యక్షుడు సాయిని మల్లేశంను ఘనంగా సన్మానించారు. **తెలంగాణ సాంప్రదాయానికి ప్రతిక బోనాలు..** తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయానికి , వైభవానికి ప్రతీకగా బోనాలు నిలుస్తాయని బిజెపి జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం అన్నారు. ఆదివారం రోజున కరీంనగర్ పట్టణం కొత్త యస్వాడ లో జరిగిన బోనాల వేడుకల్లో జిల్లా అధ్యక్షులు సాయిని మల్లేశం పాల్గొన్నారు. అమ్మవారి దయతో ప్రజలందరూ సుభిక్షంగా, సుఖ సంతోషాలతో ఉండాలని సాయిని మల్లేశం ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కొత్త యస్వాడ స్థానికులు నూతన జిల్లా అధ్యక్షులుగా నియమితులైన సాయిని మల్లేశం ను ఘనంగా సన్మానించారు. **బిజెపి ఈస్ట్ జోన్ అధ్యక్షునికి పరామ ర్శ....** బిజెపి ఈస్ట్ జోన్ అధ్యక్షులు అవదుర్తి శ్రీనివాస్ తండ్రి ఇటీవల మృతి చెందారు. ఆదివారం రోజున బిజెపి జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం వారి కుటుం బ సభ్యులను పరామర్శించారు. శ్రీనివాస్ తండ్రి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.

# 'హర్ ఘర్ తిరంగా' అభియాన్ - విజయవంతం చేయాలి..

**ప్రతి ఇంటి పై జాతీయ జెండా ఏగరాలి...**

**బీజేపీ జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం పిలుపు**

**కరీంనగర్ టౌన్ ఆగస్టు 09(పిసిడబ్ల్యూ న్యూస్):** ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని దేశవ్యాప్తంగా అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 'హర్ ఘర్ తిరంగా' అభియాన్ కార్యక్రమాన్ని కరీంనగర్ జిల్లాలో విజయవంతం చేసేందుకు తగిన కృషి చేయాలని , ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగిరేలా బిజెపి శ్రేణులు తగిన కృషి చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం పిలుపునిచ్చారు. హర్ గర్ తిరంగా అభియాన్ ప్రోగ్రాం పురస్కరించుకుని బిజెపి మండల, జోన్ అధ్యక్షులతో , పార్టీ ముఖ్య నేతలతో ఆదివారం రోజున కరీంనగర్లోని శుభ మంగళ కన్వెన్షన్ హాల్లో సమావేశం జరిగింది. ఈసమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 'హర్ ఘర్ తిరంగా' అభియాన్ ప్రోగ్రామ్‌లు ఈ నెల 10 నుండి ప్రారంభం కానున్నాయన్నారు.. మండల పార్టీల ఆధ్వర్యంలో తిరంగా కార్యక్రమాలను మరియు 'తిరంగా యాత్ర'లను విజయవంతంగా నిర్వహించాలని పార్టీ శ్రేణులకు స్పష్టమైన దిశానిర్దేశం చేశారు.కుల, మత, వర్గాలకు అతీతంగా ప్రతి భారతీయుడు, విద్యార్థులు పెద్ద ఎత్తున భాగస్వామ్యమై స్వచ్ఛందంగా తమ ఇళ్లపై





జాతీయ జెండాను ఎగురవేయాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశంపై తమకున్న భక్తిభావాన్ని చాటుకోవడానికి ఇది సువర్ణావకాశమని పేర్కొన్నారు. స్వాతంత్ర్య దినోత్సవానికి ముందుగా, ఆగస్టు 12 నుంచి 14 వరకు మహాపురుషులు మరియు స్వాతంత్ర్య సమరయోధుల విగ్రహాలను శుద్ధి చేసి, స్మారక చిహ్నాల చుట్టూ ప్రత్యేక పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టాలని శ్రేణులను కోరారు.కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా ప్రతి గ్రామంలో, ప్రతి కూడలిలో తిరంగా ర్యాలీలు, దేశభక్తి ప్రదర్శనలు మరియు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత, ప్రతి పౌరుడిని మానసికంగా దేశంతో అనుసంధానించే ఒక గొప్ప సామాజిక ఉద్యమంగా ఈ కార్యక్రమం రూపాంతరం చెందిందని, ప్రతి ఏటా ఇది ఘనంగా జరుగుతోందని గుర్తుచేశారు.మన జాతీయ పతాకం త్రివర్ణ పతాకం దేశ ప్రజలందరి ఐక్యతకు, సమైక్యతకు మరియు అఖండతకు ప్రతీక. జిల్లాలో దేశభక్తి వాతావరణం పరిమళించేలా ప్రతి కార్యకర్త బాధ్యతాయుతంగా వ్యవహరించి, ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగిరేలా చూసి 'హర్ ఘర్ తిరంగా' అభియాన్‌ను విజయం చేయాలని ఆయన కోరారు. అనంతరం బిజెపి మాజీ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, మేయర్ కోలగా ని శ్రీనివాస్ ,రాష్ట్ర అధికార ప్రతినిధి,డిప్యూటీ మేయర్ సునీల్ రావు, సీనియర్ నాయకులు, బాస సత్యనారాయణ రావు, కన్న బోయిన ఓదెలు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుగొండ నాగేశ్వర్ రెడ్డి, పార్లమెంట్ కన్వీనర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి మాడవెంకటరెడ్డి, గుజ్జ శ్రీనివాస్ లతో పాటు జిల్లా ముఖ్యనేతలు, మండలాల, జోన్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు. సమావేశాన్ని నూతన జిల్లా అధ్యక్షులు సాయిని మల్లేశం ను, మాజీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి లను బిజెపి శ్రేణులు ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు.

# నగరపాలక సంస్థ పరిధిలోని పలు డివిజన్లలో జరిగిన బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న నగర మేయర్ కొలగాని శ్రీనివాస్

**కరీంనగర్ టౌన్ ఆగస్టు 09 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలోని పలు డివిజన్లలో ఘనంగా నిర్వహించిన బోనాల ఉత్సవాల్లో నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ అమ్మవారికి బోనం ఎత్తుకొని భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు సమర్పించుకున్నారు.ఈ సందర్భంగా మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ, బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు మరియు ఆధ్యాత్మిక విశ్వాసాలకు ప్రతీక అని పేర్కొన్నారు. ప్రజలంతా సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. తెలంగాణ ఆధ్యాత్మిక వైభవాన్ని ప్రతిబింబించే బోనాల ఉత్సవాలను ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో నిర్వహించడం అభినందనీయమని అన్నారు.బోనాల ఉత్సవాలు సమాజంలో ఐక్యత, సామరస్యం, భక్తి భావాన్ని పెంపొందిస్తాయని,








తెలంగాణ సంస్కృతి పరిరక్షణలో ఈ ఉత్సవాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని మేయర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ వై. సునీల్ రావు, కార్పొరేటర్లు మాసం గణేష్, చొప్పరి జయశ్రీ, సొగాని కొమరయ్య, నలువాల రవీందర్, పొన్నం లక్ష్మీ మొండయ్య, ఇతర ప్రజాప్రతినిధులు, భక్తులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బోనాల వేడుకల్లో శ్రీ నల్లపోచమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు

**అమ్మవారి దయతో అందరూ సుఖసంతోషాలతో ఉండాలి: పుండరీ చారి**

**హైదరాబాద్, ఆగస్టు 9(పిసిడబ్ల్యూ న్యూస్):** అంబర్‌పేట డివిజన్ పటేల్‌నగర్‌లోని శ్రీ నల్లపోచమ్మ అమ్మవారి ఆలయంలో బోనాల వేడుక సందర్భంగా ఆదివారం ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్ట్ జూలూరు పుండరీ చారి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో మానవతా విలువలు మరింతగా పెంపొందాలని, డ్రగ్స్ రహిత భారతదేశ నిర్మాణం జరగాలని శ్రీ నల్లపోచమ్మ అమ్మవారిని మనసారా ప్రార్థించినట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా సమృద్ధిగా వర్షాలు కురిసి అన్ని ప్రాజెక్టులు, చెరువులు నిండాలని, రైతులు సిరిసంపదలతో తులతూగాలని



ఆకాంక్షించారు.విలువలతో కూడిన సమాజ నిర్మాణం జరగాలని, శాస్త్ర సాంకేతిక రంగాల్లో భారత్ ప్రపంచంలో అగ్రస్థానంలో నిలవాలని కోరుకున్నారు. భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలు, ఆధ్యాత్మికత ప్రపంచానికి మార్గదర్శకంగా నిలవాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. శ్రీ నల్లపోచమ్మ అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని ఆ కాం క్షిం చా రు. ఈ కార్యక్రమంలో పోలోజు చంద్రకళ, పోలోజు ప్రశాంత్, పోలోజు స్వరూపారాణి, పోలోజు వరుణ్, పోలోజు వకలేశ్వరి తదితరులు పాల్గొన్నారు

# డిసిసి కార్యాలయంలో క్విట్ ఇండియా దినోత్సవ వేడుకలు

**- జెండా ఆవిష్కరించిన వైద్యుల అంజన్ కుమార్**

**స్వాతంత్ర్య సమరయోధులకు ఘన నివాళి..క్విట్ ఇండియా స్ఫూర్తిని నేటి తరానికి అందించాలి**

**1942 భారత్ ఛోడో పిలుపే స్వాతంత్ర్యానికి నాంది : వైద్యుల అంజన్ కుమార్**



**కరీంనగర్ టౌన్ ఆగస్టు 9(పిసిడబ్ల్యూ న్యూస్):** నేడు క్విట్ ఇండియా దినోత్సవం ను పురస్కరించుకొని కరీంనగర్ డిసిసి కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమానికి కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించి స్వాతంత్ర్య సమరయోధులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 1942 ఆగస్టు 9న ముంబైలోని క్రాంతి మైదాన్ నుండి మహాత్మా గాంధీ "భారత్ ఛోడో" అనే చారిత్రాత్మక పిలుపునిచ్చారని తెలిపారు. బ్రిటిష్ వారు భారతదేశాన్ని విడిచి వెళ్లాలని ఇచ్చిన ఈ పిలుపు ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టించిందని అన్నారు. గాంధీజీ నేతృత్వంలో జరిగిన శాంతియుత క్విట్ ఇండియా ఉద్యమ ఫలితంగానే నేడు మన దేశం స్వతంత్రంగా వర్ధిల్లుతుందని గుర్తు చేశారు. ఆనాటి మహా నాయకులు, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ప్రతి ఒక్కరూ గుర్తు చేసుకోవాలని, నాటి ఉద్యమ స్ఫూర్తిని నేటి తరానికి తెలియజేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని పేర్కొన్నారు. క్విట్ ఇండియా ఉద్యమ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని యావత్ కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నేతలు లికోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్య ప్రసన్న రెడ్డి, మాజీ జిల్లా సేవాదళ్ చైర్మన్ ముస్తాక్ అహ్మద్, మాజీ అర్బన్ బ్యాంక్ చైర్మన్ కర్ర రాజశేఖర్ తో పాటు నాయకులు అహమ్మద్ అలీ, మూల కృష్ణారెడ్డి, వంగల విద్యాసాగర్, చర్ల పద్మ, బొబ్బిలి విక్టర్, అంజయ్య గౌడ్, శ్రీకాంత్, నిహాల్, జువ్వాడి అమరేంద్రరావు, అమీర్, కుంభాల రాజ్ కుమార్,వసీం, శిల్ప, మజీద్ అలీ ఖాన్, కలియుముద్దీన్, హాజీ, షబానా మహమ్మద్ అనీఫ్, మంద మహేష్, ఊకంటి రవీందర్ రెడ్డి, ఇమ్రాన్ గని, పెంట శేఖర్, బషీరుద్దీన్, అంజయ్య, రంగ నాయక్,హైమద్, కూన దామోదర్, పాల్గొన్నారు.

# నారాయణపూర్ రిజర్వాయర్ నిధుల విడుదలపై సర్వత్రా హర్షం

**సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చిత్రపటాలకు పాలాభిషేకం.**



**గంగాధర ఆగస్టు 9(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలో ఈరోజు శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టులో భాగంగా ఉన్న గంగాధర మండలం నారాయణపూర్ రిజర్వాయర్ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం రూ. 20 కోట్లు మంజూరు చేయడం పట్ల చొప్పదండి నియోజకవర్గ వ్యాప్తంగా ఆనందోత్సాహాలు వ్యక్తమవుతున్నాయి. చొప్పదండి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఈరోజు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, మరియు స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం గార్ల చిత్రపటాలకు నాయకులు, కార్యకర్తలు మరియు రైతులు పాలాభిషేకం చేశారు. గతంలో నారాయణపూర్ నిర్వాసితుల పరిహారం కోసం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం గారి చొరవతో రూ. 23.50 కోట్లు మంజూరైన విషయం తెలిసిందే. తాజాగా రిజర్వాయర్ కట్ట మరమ్మతులు, గ్రావిటీ కాలువల పూర్తి, బండ్ పటిష్ఠం వంటి అభివృద్ధి పనుల కోసం మరో రూ. 20 కోట్లు విడుదల చేయడంపై నియోజకవర్గ రైతాంగం తీవ్ర సంతోషం వ్యక్తం చేస్తోంది. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న పలువురు రైతులు మాట్లాడుతూ.. నారాయణపూర్ రిజర్వాయర్ అనేది కేవలం ఒక్క గ్రామానికి సంబంధించిన సమస్య కాదని స్పష్టం చేశారు. ఈ రిజర్వాయర్ పనులు పూర్తి అయితే చొప్పదండితో పాటు పరిసర ప్రాంతాల్లోని వందలాది గ్రామాలు సస్యశ్యామలం అవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. దశాబ్దాలుగా నలుగుతున్న ఈ సమస్యకు నిధులు మంజూరు చేయించి శాశ్వత పరిష్కారం చూపుతున్నందుకు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు మాట్లాడుతూ.. చొప్పదండి నియోజకవర్గంలోని సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసి, ప్రతి ఎకరాకూ సాగునీరు అందించడమే లక్ష్యంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం గారు నిరంతరం శ్రమిస్తున్నారని కొనియాడారు. ఎమ్మెల్యే గారి విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించి, నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి నియోజకవర్గ ప్రజల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ నిధుల విడుదలతో ప్రాజెక్టు పనులు వేగవంతమై చొప్పదండి, పక్క నియోజకవర్గాల్లోని సుమారు 49,500 ఎకరాలకు నేరుగా సాగునీరు అందుతుందని, భూగర్భ జలాలు పెరిగి మరో లక్ష ఎకరాలకు మేలు జరుగుతుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పలు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంత్రి మహేందర్, జవ్వాజి హరీష్, గోగూరి నాగభూషన్ రెడ్డి,సింగిల్ విండో చైర్మన్లు కోల రమేష్,సురేందర్ రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ బోయిని ఎల్లేశ్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దుబ్బాసి బుచ్చయ్య, సర్పంచుల సంఘం మండల అధ్యక్షులు ముద్దం నగేష్, కడారి మల్లేశం,జిల్లా కాంగ్రెస్ నాయకులు పురుమల్ల మనోహర్,చిలువేరి నారాయణ,రోమాల రమేష్ , సాగి అజయ్ రావు నాయకులు, కార్యకర్తలు,మహిళలు,రైతులు పాల్గొన్నారు.

# క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో ప్రజాస్వామ్య పరిరక్షణకు కాంగ్రెస్ పిలుపు



**కొత్తపల్లి కాంగ్రెస్ కార్యాలయంలో ఘనంగా పతాకావిష్కరణ**

**కొత్తపల్లి ఆగస్టు 09 (పిసిడబ్ల్యూ న్యూస్):** క్విట్ ఇండియా ఉద్యమ దినోత్సవాన్ని పురస్కరించుకొని కొత్తపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. కరీంనగర్ అర్బన్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి రాచకొండ ప్రభాకర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి డీసీసీ ప్రధాన కార్యదర్శి పొన్నం సత్యనారాయణ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు క్విట్ ఇండియా ఉద్యమంలో మహాత్మా గాంధీతో పాటు ఎందరో స్వాతంత్ర్య సమరయోధులు చేసిన త్యాగాలను స్మరించుకున్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం కాంగ్రెస్ పార్టీ పోషించిన కీలక పాత్రను గుర్తు చేసుకుంటూ, నేటి తరానికి స్వాతంత్ర్య సమరయోధుల స్ఫూర్తిని అందించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య విలువలు, రాజ్యాంగ పరిరక్షణ, సామాజిక న్యాయం కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాడుతుందని నాయకులు తెలిపారు. దేశ ఐక్యత, సమగ్రతను కాపాడుతూ ప్రజల సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ శ్రేణులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో 17వ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్, 18వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొన్నం శ్రీనివాస్, అర్బన్ డీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ గున్నాల రమేష్, కొత్తపల్లి ఎస్సీ సెల్ అధ్యక్షులు దుబ్బాసి కుమార్, కొత్తపల్లి మాజీ ఉపసర్పంచ్ ఎర్ర కనుక రెడ్డి, తుమ్మ ప్రతాప్ రెడ్డి, బీసీ సెల్ జిల్లా కార్యదర్శి యస్వడా రాజ్ కుమార్, కొత్తపల్లి మైనార్టీ సెల్ అధ్యక్షులు వికార్ అహ్మద్ ఖాన్, కొత్తపల్లి ఎస్టీ సెల్ అధ్యక్షులు కుతాటి శ్రీనివాస్, కొత్తపల్లి బీసీ సెల్ అధ్యక్షులు సంఘం మునీందర్, కరీంనగర్ అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు జేరిపోతుల వాసు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాపర్తి రాజు, కావ్వంపల్లి రాజు, గొనె పవన్, గుండా శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామస్థాయి బలోపేతమే కాంగ్రెస్ విజయానికి పునాది

**● రఘునాథగూడెంలో గ్రామ శాఖ కమిటీలు ఏకగ్రీవంగా ఎన్నిక**







**కల్లూరు, ఆగస్టు 9 (పిసిడబ్ల్యూ న్యూస్) :** రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి గ్రామస్థాయి నాయకత్వమే ప్రధాన ఆధారం అని నాయకులు పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నిజమైన లబ్ధిదారులకు చేరాలంటే గ్రామస్థాయిలో బలమైన నాయకత్వం అవసరమని, ఆ దిశగా గ్రామ శాఖ కమిటీల ఏర్పాటు కీలకమని తెలిపారు. సర్పంచ్ కుక్క సుధారాణి రానా, ఉప సర్పంచ్ కర్నాటి కోటేశ్వరి రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో గ్రామ ప్రజల సమక్షంలో జరిగిన ఈ ఎన్నికలు ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాఘమయి దయానంద్ ఆదేశాల మేరకు నిర్వహించబడినట్లు నాయకులు తెలిపారు. ఈ నేపథ్యంలో కల్లూరు మండలంలోని రఘునాథగూడెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామస్థాయి కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. గ్రామ శాఖ అధ్యక్షుడిగా బండి జమలయ్య, ప్రధాన కార్యదర్శిగా శీలం నర్సిరెడ్డి, ఉపాధ్యక్షుడిగా ఖమ్మంపాటి రాము ఎన్నికయ్యారు. అలాగే బీసీ సెల్ అధ్యక్షుడిగా రావుల సీతయ్య, ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా జానపాటి రవి, మైనార్టీ సెల్ అధ్యక్షుడిగా ఎస్కె మదర్ సాహెబ్,రైతు కాంగ్రెస్ అధ్యక్షుడిగా రావుల నరసింహారావు, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా శీలం సుధాకర్ రెడ్డి, కార్మిక విభాగం అధ్యక్షుడిగా కర్ణాటక వెంకటరెడ్డి, ప్రచార కమిటీ అధ్యక్షుడిగా పోతురాజు నాగేశ్వరరావు, బూత్ కమిటీ అధ్యక్షుడిగా పానుగంటి లక్ష్మయ్య, సోషల్ మీడియా అధ్యక్షుడిగా శీలం వీరారెడ్డి లను ఎన్నుకున్నారు. ఎన్నికైన అన్ని అధ్యక్షులు ఎమ్మెల్యేకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ, తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని పేర్కొన్నారు. గ్రామస్థాయిలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తామని, ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందిస్తామని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కుక్క రానా, సాంబయ్య, సూర్యనారాయణ,కర్నాటి రామకృష్ణారెడ్డి, శీలం రామకృష్ణారెడ్డి, ప్రసాద్ రెడ్డి, జానపాటి వెంకటేశ్వర్లు, కుడుమల కొండారెడ్డి,కుక్క లాలు, శ్రీను, దుర్గాప్రసాద్, పర్సా వెంకటి, బట్టు బాలు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ సంబంధానికి అడ్డుగా ఉందని అత్త హత్య...!

**● మహిళను హత్య చేసి.. మృతదేహాన్ని తగులబెట్టినట్లు ఆరోపణ**

**● ఇద్దరు నిందితుల అరెస్టు.. రిమాండ్‌కు తరలింపు**




**సత్తుపల్లి, ఆగస్టు 9 (పిసిడబ్ల్యు న్యూస్)** :అక్రమ సంబంధానికి అడ్డుగా ఉందన్న కారణంతో ఓ మహిళను హత్య చేసి, మృతదేహాన్ని తగులబెట్టిన ఘటన సత్తుపల్లి మండలంలో కలకలం రేపింది. ఈ కేసులో తుంబూరు గ్రామానికి చెందిన వెదుళ్ల తిరుపతిరావు (55), పగుట్ల సునీత (35)లను పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. వైరా ఏసీపీ, కల్లూరు ఇన్‌చార్జి సారంగపాణి ఆధ్వర్యంలో నిందితులను మీడియా సమావేశంలో ప్రవేశపెట్టారు. సత్తుపల్లి సీఐ తుమ్మలపల్లి శ్రీహరి ఆధ్వర్యంలో కేసు దర్యాప్తు కొనసాగుతోంది. పోలీసుల వివరాల ప్రకారం.. తిరుపతిరావుకు రెండు వివాహాలు కాగా, తుంబూరులో రెండో భార్య మంగమ్మతో కలిసి ఉంటున్నాడు. భర్తను కోల్పోయిన అదే గ్రామానికి చెందిన సునీతతో కొంతకాలంగా తిరుపతిరావుకు అక్రమ సంబంధం ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఈ విషయం మంగమ్మ, ఆమె తల్లి వెంకట నర్సమ్మకు తెలియడంతో కుటుంబంలో తరచూ గొడవలు జరిగేవని పేర్కొన్నారు. జూలై 30న దుద్దేపూడిలో సునీత పనిచేస్తున్న ఇంటి వద్ద మంగమ్మ, వెంకట నర్సమ్మ ఆమెను దూషించి కొట్టినట్లు పోలీసులు తెలిపారు. దీంతో అవమానానికి గురైన సునీత, తిరుపతిరావుతో కలిసి వెంకట నర్సమ్మను హత్య చేయాలని పథకం వేసినట్లు పేర్కొన్నారు. **అర్ధరాత్రి ఇంట్లోకి వెళ్లి** ఆగస్టు 2 అర్ధరాత్రి సమయంలో వెంకట నర్సమ్మ ఇంటికి వెళ్లిన ఇద్దరూ.. ఆమె టీవీ చూస్తూ కూర్చున్న సమయంలో చీర కొంగుతో మెడకు బిగించి హత్య చేసినట్లు పోలీసుల దర్యాప్తులో వెల్లడైనట్లు తెలిపారు. అనంతరం మృతదేహాన్ని తిరుపతిరావు ద్విచక్రవాహనంపై తరలించి నారాయణపురం ఆంజనేయస్వామి ఆలయం దాటిన తర్వాత రహదారి పక్కన ఎండిన కట్టెలు, కొబ్బరి మట్టలు, చెత్తలో ఉంచి పెట్రోల్ పోసి నిప్పంటించినట్లు పేర్కొన్నారు. మరుసటి రోజు మృతదేహం పూర్తిగా కాలిపోకపోవడంతో మళ్లీ చెత్త, కొబ్బరి మట్టలు వేసినట్లు తెలిపారు. ఆగస్టు 3న రాత్రి మిగిలిన శరీర భాగాలను ఆకుపచ్చ రంగు గుడ్డలో చుట్టి కొంతదూరంలోని మరో ప్రాంతానికి తరలించి, అక్కడ కూడా పెట్రోల్ పోసి తగులబెట్టినట్లు పోలీసులు తెలిపారు. **సాక్ష్యాలు స్వాధీనం** అనంతరం ఈ ఘటనపై గ్రామానికి చెందిన సర్పంచ్ వీరబాబు, తుంబూరు జీపీఓ ఎక్కిరాల లక్ష్మణ్‌లకు తిరుపతిరావు సమాచారం ఇచ్చినట్లు పోలీసుల వివరాలు. కేసు దర్యాప్తులో భాగంగా నిందితులు ఉపయోగించిన ద్విచక్రవాహనం, రెండు సెల్‌ఫోన్లు, మృతురాలి పగిలిన సెల్‌ఫోన్, రెండు ఖాళీ పెట్రోల్ బాటిళ్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కేసు దర్యాప్తు కొనసాగుతోందని, మరిన్ని వివరాలు దర్యాప్తు అనంతరం వెల్లడిస్తామని పోలీసులు తెలిపారు.

# అణగారిన వర్గాల ఆత్మగౌరవ సమరం

**- రాజ్యాధికారమే గిరిజన సాధికారతకు ఏకైక మార్గం!**
**- కులం గోడలను బద్దలుకొట్టి బహుజనుల ఐక్యపోరుకు ఖమ్మం నేల పిలుపు**
**- ఘనంగా 'అంతర్జాతీయ గిరిజన దినోత్సవం'**
**- లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు బానోతు భద్రు నాయక్**





**ఖమ్మం ప్రతినిధి, ఆగస్టు 9 (పిసిడబ్ల్యూ న్యూస్) :** గిరిజన జాతుల అస్తిత్వం, ఆత్మగౌరవం, హక్కుల పరిరక్షణ కేవలం రాజ్యాధికారంతోనే సాధ్యమవుతాయని, బహుజనులంతా ఐక్యంగా కదిలి తమ సొంత ఎజెండాతో పోరాటాలు ఉధృతం చేయాలని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు బానోతు భద్రు నాయక్ తో పాటు పలువురు గిరిజన, బహుజన నాయకులు పిలుపునిచ్చారు.సమాజంలో అత్యంత వెనుకబడిన, అణచివేతకు గురవుతున్న గిరిజన తెగల సాధికారత కేవలం ఓట్ల రాజకీయాల కోసం వాడే వాగ్దానాలతో రాదని, స్వయంపాలన, రాజకీయ ప్రాతినిధ్యం పొందినప్పుడే సాధ్యమని తేల్చిచెప్పారు. అగ్రవర్ణ పార్టీలు, పాలకుల పన్నాగాలకు బలికాకుండా, వారి చేతుల్లో కీలుబొమ్మలుగా మారకుండా సొంత రాజ్యాధికార ఎజెండాతో ముందుకు సాగాల్సిన చారిత్రక అవసరం ఆసన్నమైందని స్పష్టం చేశారు. ఆదివారం ఖమ్మంలోని హోటల్ శ్రీధర్ కాన్ఫరెన్స్ హాలులో లంబాడి హక్కుల పోరాట సమితి, వీరనారీమణుల ఆశయ సాధన సమితి సంయుక్త ఆధ్వర్యంలో 'అంతర్జాతీయ గిరిజన దినోత్సవం' ఘనంగా నిర్వహించబడింది. కార్యక్రమం ప్రారంభంలో గిరిజనజాతి పతాకాన్ని ఆవిష్కరించి, దివంగత మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.రాజ్యాధికార పార్టీ రాష్ట్ర కార్యదర్శి గట్ల రాజన్న మాట్లాడుతూ, పాలకుల విభజించుపాలించు విధానాల వల్ల గిరిజన జాతి తమ మూలాలను, అస్తిత్వాన్ని కోల్పోతోందని ఆందోళన వ్యక్తం చేశారు. మైదాన, ఏజెన్సీ ప్రాంతాల గిరిజనుల మధ్య కల్పిత వైషమ్యాలు సృష్టించి వారి సాధికారతను అడ్డుకుంటున్నారని ధ్వజమెత్తారు. కులం గోడలను బద్దలు కొట్టి, రాజ్యాధికారమే ఏకైక లక్ష్యంగా బహుజనులంతా సంఘటిత ఉద్యమాలు నిర్మించాలని పిలుపునిచ్చారు. రాజ్యాధికార పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు పటేల్ వనజ డిమాండ్ చేస్తూ, గిరిజనుల రక్షణకు ఉన్న చట్టాలను చిత్తశుద్ధితో పటిష్టంగా అమలు చేయాలన్నారు. చట్టాల పటిష్ట అమలే గిరిజన సంస్కృతి, సాంప్రదాయాలు, మనుగడకు రక్షణగా నిలుస్తుందని, బహుజనులంతా రాజ్యాధికారం కైవసం చేసుకునే దిశగా సమరశీల పోరాటాలు చేపట్టాలని కోరారు. లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు బానోతు బద్రు నాయక్ అధ్యక్షత వహిస్తూ... గిరిజనులు రాజకీయ స్వార్థాలకు అతీతంగా తమ సమస్యల పరిష్కారానికై ఒక నిర్దిష్టమైన ఎజెండాతో రాజ్యాధికారం దిశగా అడుగులు వేయాలని ఉద్బోధించారు.వీరనారీమణుల ఆశయ సాధన సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్య ఉపేంద్ర బాయి మాట్లాడుతూ... తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం నుండి నేటి వరకు ఏ విప్లవానికైనా, ఉద్యమానికైనా మహిళల భాగస్వామ్యమే పునాది అని గుర్తుచేశారు. గిరిజనుల రాజ్యాధికార ఉద్యమాల్లో మహిళలకు తగిన ప్రాధాన్యత, ప్రాతినిధ్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బహుజన జేఏసీ నాయకులు నకిరికంటి సంజీవరావు, దాసరి శ్రీను, యలమందల జగదీష్, వీరన్న నాయక్, రాజ్యాధికార పార్టీ నాయకులు స్వర్ణక్క, విజయలక్ష్మి, శ్రీనివాస్, విశ్వనాథం గౌడ్, వినయ్, నాగేశ్వరరావు, సోమన్నలతో పాటు వీరనారీమణుల ఆశయ సాధన సమితి నాయకులు సరోజిని, నాగమణి, జ్యోతి, కళావతి, బుజ్జి, త్రివేణి, ఉష, లక్ష్మి, దేవి, సుజాత, లలిత, కవిత, ఈరమ్మ మరియు బహుజన జేఏసీ ప్రతినిధులు అనిల్ నాయక్, నాగేంద్ర నాయక్, నెహ్రూ, సురభి, శ్రీనివాస నాయక్, కేశవ్, మురళి తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఐక్యపోరాటాలకు మద్దతు ప్రకటించారు.

---

# 'నిర్మల్ హృదయ' విద్యా శిఖరం నేలరాలింది

**- 'నిర్మల హృదయుడు' సాంబశివరెడ్డికి కన్నీటి వీడ్కోలు**
**- వేలాది మందికి విద్యాదానం చేసిన మహనీయుడికి మూమెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ (ఎంపీజే) ప్రగాఢ సంతాపం..**
**- భౌతికకాయానికి నివాళులర్పించిన జిల్లా అధ్యక్షులు షేక్ ఖాసీం**



**ఖమ్మం ప్రతినిధి, ఆగస్టు 9 (పిసిడబ్ల్యూ న్యూస్) :** అక్షర జ్ఞానాన్ని పంచుతూ, వేలాది మంది విద్యార్థుల భవితకు బాటలు వేసిన విద్యాదాత, ఖమ్మం నగరంలోని ప్రతిష్ఠాత్మక 'నిర్మల హృదయ' విద్యా సంస్థల అధినేత వంగా సాంబశివరెడ్డి గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందడం నగరంలో తీవ్ర విషాదాన్ని నింపింది. ఆయన మరణవార్త పట్ల మూమెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ (ఎంపిజే) జిల్లా అధ్యక్షులు షేక్ ఖాసీం తీవ్ర దిగ్భ్రాంతిని, ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఖమ్మంలోని సాంబశివరెడ్డి స్వగృహానికి ఆదివారం చేరుకున్న ఆయన.. ఆ మహనీయుడి భౌతికకాయాన్ని సందర్శించి, కన్నీటి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు షేక్ ఖాసిం మాట్లాడుతూ.. సాంబశివరెడ్డి కేవలం ఒక పాఠశాలకు కరస్పాండెంట్ మాత్రమే కాదని, ఎంతో మందికి జీవిత మార్గదర్శి అని గుర్తుచేసుకున్నారు. అలుపెరగని కృషితో విద్యా రంగానికి ఆయన అందించిన నిస్వార్థ సేవలు చరిత్రలో చిరస్మరణీయంగా నిలిచిపోతాయన్నారు. కేవలం అక్షరాలు నేర్పించడమే కాకుండా, విద్యార్థులను ఉన్నత నైతిక విలువలు, మానవత్వం కలిగిన ఉత్తమ భావిభారత పౌరులుగా తీర్చిదిద్దడంలో సాంబశివరెడ్డి చూపిన చొరవ, అంకితభావం ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయమని కొనియాడారు. ఆయన ఆకస్మిక మరణం విద్యా రంగానికి ఎన్నటికీ పూడ్చలేని లోటని, ఆయన రగిలించిన విద్యా స్ఫూర్తి భవిష్యత్ తరాలకు దారిచూపుతుందని ఉద్వేగంగా పేర్కొన్నారు. ఈ కష్ట సమయంలో ఆయన కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని వారు ఆకాంక్షించారు. సాంబశివరెడ్డి భౌతికకాయానికి నివాళులర్పించిన వారిలో ఎంపిజే జిల్లా కోశాధికారి ఎండి. హకీమ్, సీనియర్ సభ్యులు అంజద్ పాషా తదితరులు ఉన్నారు.

---

# కేంద్రీయ విద్యాలయకు పూర్తిస్థాయిలో మౌళికవసతులు కల్పించి ఉన్నతంగా తీర్చిదిద్దాలి

**కడప ఆగస్టు 9 (పిసిడబ్ల్యూ న్యూస్) :** కేంద్రీయ విద్యాలయ స్కూల్ చిల్డ్రన్ పేరెంట్స్అసోసియేషన్ సర్వసభ్యసమావేశం ఆదివారం ఉదయం కడప ప్రెస్ క్లబ్ లో అంబేద్కర్ గారి అధ్యక్షతన జరిగింది. పేరెంట్స్ అసోసియేషన్ ట్రెజరర్ జితేంద్ర మాట్లాడుతూ కేవీ పరిరక్షణలో పేరెంట్స్ అసోసియేషన్ ముందుండి పనిచేస్తున్నదని,కేంద్రీయ విద్యాలయకు మరో రెండు అదనపు బస్ లు ఏర్పాటుచేయాలని,మున్సిపల్ నీటి సౌకర్యం కల్పించాలని,కేవీ బయట వీధి లైట్లు ఏర్పాటుచేయాలని,విద్యాహక్కు చట్టం క్రింద ఎంపికైన విద్యార్థులకు బుక్స్,యూనిఫామ్,రవాణా ఖర్చు రీయంబర్సుమెంట్ ఇవ్వాలని,కేవీ లో మరింతగా విద్యా ప్రమాణాలు పెంచేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశానికి అధ్యక్షత వహించిన అంబేద్కర్ మాస్టారుడుతూ కేవీ లో మొక్కల పెంపకంలో తల్లిదండ్రులం కూడా భాగస్వామ్యమవుతున్నామని,పిల్లల ఉన్నతమైన భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు మరింతగా సమయం కేటాయించాలని,జాగ్రత్తలు తీసుకోవాలని,కేవీ లో తీసుకోవాల్సిన అభివృద్ధి కార్యక్రమలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుపోతామన్నారు. పేరెంట్స్ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి అనిల్ శాంసన్ మాట్లాడుతూ 2014 నుండి కేవీ ని అన్నివిధాలా తీర్చిదిద్దడంలో పేరెంట్స్ అసోసియేషన్ కృషిచేస్తున్నదని,కేవీ మేనేజ్మెంట్ తో ఎప్పటికప్పుడు సమస్యల పరిష్కారం కోసం మాట్లాడుతున్నామని,కేవీ తల్లిదండ్రులు మరింతగా కలిసి రావాలని కోరారు. సమావేశంలో కేవీ బస్ రూట్ కార్యదర్శులు మురళీ మోహన్,వింజమూరి భాస్కర్,అధ్యక్షులు సాయి ప్రసాద్ బాబు,మహిళా కన్వీనర్ జయలక్ష్మి,కమిటీ సభ్యులు రమేష్ బాబు, వస్త్రాల నరసింహులు,అంబూరి మధు,నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

# డీఎస్సీ పై వైసిపి కుట్రలను యువత తిప్పి కొట్టాలి: టిడిపి నేత శ్రీనివాస రెడ్డి

**కడప ఆగస్టు 9 (పిసిడబ్ల్యూ న్యూస్) :** గొడ్డలి పార్టీ నాయకులు డీఎస్సీ పై చేస్తున్న కుట్ర రాజకీయాలను యువత తిప్పికొట్టాలని టిడిపి నేత, జోనల్ కో-ఆర్డినేటర్ శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం నగరంలోని ద్వారకా నగర్ లో ఆయన నివాసంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ముఖ్యమంత్రిగా చంద్రబాబు ఏడుసార్లు డిఎస్సి నిర్వహించాశారని, డీఎస్సీలో ఉత్తీర్ణులైన వారికి ఇంటర్వ్యూలో అవకతవకలు జరుగుతాయన్న ఉద్దేశంతో ఇంటర్వ్యూ రద్దు చేశారని పేర్కొన్నారు. మెరిట్ మార్కులు వచ్చిన వారికి నేరుగా ఉపాధ్యాయ ఉద్యోగాలు కల్పించబడతాయని తెలిపారు. డీఎస్సీ పరీక్షలు ఆన్లైన్లో జరిగింది వైసిపి నాయకులకు తెలియనిదా అని ప్రశ్నించారు. టిడిపి పాలనలోనే 75 శాతం ఉపాధ్యాయ పోస్టులు భర్తీ అయ్యాయని, వైసిపి నాయకులకు కడుపు మండి, ఉపాధ్యాయ ఉద్యోగాలు సాధించిన వారి కడుపు కొట్టే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. కోవిద్ సమయంలో ఉపాధ్యాయులను బ్రాందీ షాపుల్లో పనులు చేయించిన ఘనత వైసిపి దేనని చెప్పారు. రాజకీయ నిరుద్యోగులు అయిన వైసిపి కార్యకర్తలతో ఆందోళన చేస్తున్నారని విమర్శించారు. వైసిపి నాయకులు డీఎస్సీ పై నిరసనలు, దీక్షలు చేయడం సిగ్గుచేటని పేర్కొన్నారు. ప్రతి ఏడు జాబ్ క్యాలెండర్ విడుదల చేసి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. ఎన్ని జాబ్ క్యాలెండర్లు విడుదల చేసింది వైసిపి నాయకులు చెప్పాలని నిలదీశారు. వైసిపి దుష్ప్రచారాలను యువత, ప్రజలు తిప్పి కొట్టి, బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఉద్యోగాలు సాధించిన ఉపాధ్యాయులు కర్నూలు కొండారెడ్డి బురుజు ఎక్కి తమ సంతోషాన్ని వ్యక్తం చేశారని పేర్కొన్నారు. వారిని రెచ్చగొడితే తాడేపల్లి లో ఉన్న జగన్ ఇంటి పైకి ఎక్కగలరని హెచ్చరించారు.

---

# మదనపల్లిలో ఘనంగా ప్రపంచ ఆదివాసి దినోత్సవం




**మదనపల్లి, ఆగస్టు 9 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ఆంధ్రప్రదేశ్ గిరిజన యానాది సేవా సంఘం ఆధ్వర్యంలో మదనపల్లి పట్టణంలో ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గడ్డం శ్రీనివాసులు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి అన్నమయ్య, చిత్తూరు, శ్రీ సత్యసాయి జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో గిరిజన యానాదులు తరలివచ్చారు.ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని పురస్కరించుకుని ముందుగా స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి గిరిజన యానాదులు భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో గిరిజనుల హక్కులు, సంక్షేమం, అభివృద్ధికి సంబంధించిన నినాదాలు చేస్తూ పట్టణంలోని ప్రధాన వీధుల గుండా ముందుకు సాగారు. అనంతరం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకుని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అంబేద్కర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని గిరిజనుల హక్కుల సాధన కోసం ఐక్యంగా కృషి చేయాలని ఈ సందర్భంగా నాయకులు పిలుపునిచ్చారు.అనంతరం ర్యాలీ తిరిగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చేరుకుంది. అక్కడి సమావేశ భవనంలో ప్రపంచ ఆదివాసి దినోత్సవ సభను నిర్వహించారు. ఈ సమావేశానికి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గడ్డం శ్రీనివాసులు అధ్యక్షత వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ గిరిజన యానాది సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు పులి శ్రీనివాసులు, సంఘం గౌరవ అధ్యక్షులు జానం గంగిరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజనుల సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి రంగాల్లో సమగ్ర అభివృద్ధి సాధించేందుకు ప్రభుత్వాలు మరింత దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. గిరిజనుల సంక్షేమానికి అందుబాటులో ఉన్న ప్రభుత్వ పథకాలు, హక్కులు ప్రతి కుటుంబానికి చేరేలా చర్యలు తీసుకోవాలని కోరారు.ప్రపంచ ఆదివాసి దినోత్సవం కేవలం వేడుకలకు మాత్రమే పరిమితం కాకుండా ఆదివాసీల హక్కులు, సంస్కృతి, సంప్రదాయాలు, జీవన విధానం, సహజ వనరులపై వారి హక్కుల పరిరక్షణకు సంబంధించిన అంశాలను గుర్తుచేసే ముఖ్యమైన రోజని వారు పేర్కొన్నారు. గిరిజన సమాజం ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి సంఘటితంగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు.గడ్డం శ్రీనివాసులు మాట్లాడుతూ, యానాది గిరిజనుల అభివృద్ధికి విద్య అత్యంత కీలకమని పేర్కొన్నారు. ప్రతి గిరిజన కుటుంబం తమ పిల్లలను చదివించి ఉన్నత విద్య వైపు ప్రోత్సహించాలని సూచించారు. గిరిజనులకు అందాల్సిన సంక్షేమ పథకాలు, విద్యా అవకాశాలు, ఉపాధి అవకాశాలు పూర్తిస్థాయిలో అందేలా సంఘం నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. యానాది సమాజం ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం ప్రభుత్వ యంత్రాంగంతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతామని చెప్పారు.గిరిజనుల అభివృద్ధితో పాటు వారి సంప్రదాయాలు, సంస్కృతి, ఆచార వ్యవహారాలను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. గిరిజన సమాజంలో ఐక్యతను పెంపొందించుకుని హక్కుల సాధన కోసం కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య, చిత్తూరు, శ్రీ సత్యసాయి జిల్లాలకు చెందిన గిరిజన యానాదులు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. దీంతో మదనపల్లి పట్టణంలో ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి. కార్యక్రమంలో సంఘ జిల్లా మహిళా నాయకురాలు నారాయణమ్మ, సంఘ నాయకులు టేకుమంద రెడ్డప్ప, చుక్కలపాటి ఆదినారాయణ, తిరుమల శెట్టి రమణ, సహదేవ, కె. శివరాం, కుప్పం రాజేష్, కోటకొండ మధు, కుప్పం కోటప్ప, జి. వెంకటేశ్వర, భూరగమంద శ్రీనివాసులు, పెద్దిరాజు తదితరులు పాల్గొన్నారు.

# గంగమ్మ తల్లి ప్రత్యేక పూజలు



**తొండూరు ఆగస్టు 9 (పిసిడబ్ల్యూ న్యూస్) :** మండల పరిధిలోని తేలూరు తుమ్మలపల్లి గ్రామంలో గంగమ్మ తల్లి కరుణించమ్మ- అంటూ భక్తి నినాదాలతో టి.తుమ్మలపల్లె గ్రామం మారుమోగింది. ఆదివారం గ్రామస్థులు గంగమ్మ తల్లికి బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు,పిల్లలు,పెద్దలు అందరూ కలిసి ఊరేగింపుగా వెళ్లి అమ్మ మమ్ములను చల్లగా చూడమ్మా అని ప్రజలు అమ్మవారికి చల్లా చల్లారు. వర్షాలు కురిసి ఊరు సుభిక్షంగా ఉండాలని,పంటలు పచ్చగా పండాలని,గ్రామంలో అందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని మహిళలు పెద్ద ఎత్తున పూజలు చేసి అమ్మవారిని వేడుకున్నారు.అనంతరం గ్రామస్థులందరూ కలిసి మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. భక్తులకు అన్నప్రసాదాలు పంపిణీ చేశారు.గ్రామమంతా అమ్మవారి భక్తిభావంతో సాగి జాతరను తలపించిందని ప్రజలు ఆనంద పార్వస్యంతో పొంగిపోయారు

# కోకాబుర్రా బంతులు శ్రీలంక పిచ్‌లు

## పడిక్కల్ శతక రహస్యమిదే

'నయావాల్' ఛతేశ్వర్ పూజారా వీడ్కోలు అనంతరం మూడో స్థానంలో నిఖార్సైన ఆటగాడి కోసం ఎదురుచూస్తున్న భారత జట్టు నిరీక్షణకు తెరపడేలా ఉంది. సాయి సుదర్శన్ గాయంతో శ్రీలంక పర్యటనకు దూరమవ్వగా.. అవకాశాన్ని అందిపుచ్చుకున్న దేవ్‌దత్ పడిక్కలశతకంతో చెలరేగాడు. ఓపెనర్లు విఫలమైనా గోడలా వికెట్ల పతనాన్ని అడ్డుకుంటూ.. కీలక భాగస్వామ్యాలు నెలకొల్పుతూ లంక బౌలర్ల భరతం పట్టిన పడిక్కల్ నేను సరైనోడిని అని నిరూపించుకున్నాడు. లంకపై అంతలా విజయవంతమవ్వడానికి పక్కా ప్లాన్‌తో సాధన చేశాడీ లెఫ్ట్ హ్యాండర్.

విదేశీ పర్యటనల్లో రాణించాలంటే అక్కడి



పరిస్థితులను అర్థం చేసుకోవాలి. ప్రత్యర్థి బౌలర్ల బల హీనతలను పసిగట్టి.. జట్టును ఆదుకునే ఇన్నింగ్స్‌లు ఆడాలి. మూడో స్థానంపై కన్నేసిన సాయి సుదర్శన్ గాయం నుంచి కోలుకోలేదు. కరుణ్ నాయర్, వాషింగ్టన్ సుందర్‌లు సైతం స్క్వాడ్‌లో లేరు. ఈ పరిస్థితుల్లో భారీ సెంచరీ కొడితే.. జట్టును గట్టెక్కిస్తే చాలు మరిన్ని అవకాశాలు వస్తాయి. వామప్ మ్యాచ్‌లో దేవ్‌దత్ పడిక్కల్ అదే పని చేశాడు.

లంక పర్యటనకు ఎంపికవ్వగానే అతడు తన బ్యాటింగ్ సన్నద్ధతను మార్చాడు. బెంగళూరులో తన చిన్నప్పటి కోచ్ మొహమ్మద్ నసీరుద్దిన్ తో కలిసి వర్కవుట్ చేశాడు. కోకాబుర్రా బంతులు, శ్రీలంక తరహా పిచ్‌లను తయారు చేయించుకొని బ్యాటింగ్ చేయడం ద్వారా అతడు వామప్ మ్యాచ్‌లో శతకం సాధించగలిగాడు.

# టీమిండియా ఇన్నింగ్స్ డిక్లేర్

## నబీ సిరాజ్ చెలరేగేనా



వామప్ మ్యాచ్‌లో దేవ్‌దత్ పడిక్కల్(142 నాటౌట్) భారీ శతకంతో కోలుకున్న భారత జట్టు ఇన్నింగ్స్ డిక్లేర్ చేసింది. రెండోరోజు ఓవర్ నైట్ స్కోర్ 357/6 వద్దే ఆటను ఆపే సిన టీమిండియా.. శ్రీలంకను బ్యాటింగ్‌కు ఆహ్వానించింది. స్వల్ప ఆధిక్యంతో రెండో ఇన్నింగ్స్ ఆరంభించిన లంకను పేసర్లు అకీబ్ నబీ, సిరాజ్‌లు వికెట్ల వేటతో దెబ్బకొడితే మ్యాచ్‌పై భారత్ పట్టు సాధించడం ఖాయం.

శ్రీలంకతో రెండు టెస్టుల సిరీస్‌కు సన్నాహక మ్యాచ్‌లో భారత జట్టు ఆదిలో తడబడినా చివరకు నిలబడింది. మూడు రోజుల వామప్ మ్యాచ్‌లో ప్రధాన ఆటగాళ్లు విఫలమైనా(142 నాటౌట్) భారీ శతకంతో రెచ్చిపోయాడు. కేఎల్ రాహుల్(41), రవీంద్ర జడేజా(63 రిటైర్డ్ హర్ట్)లతో కీలక భాగస్వామ్యం నెలకొల్పిన పడిక్కల్.. ఆఖరి ఓవర్ వరకూ క్రీజు నంటుకుపోయాడు.

మానవ్ సుతార్(41) సైతం గొప్పగా ఆడడంతో టీమిండియాను ఆలౌట్ చేయా లనుకున్న లంక బౌలర్ల ఆశలు ఆవిర య్యాయి. ఓవర్‌నైట్ స్కోర్ 357/6తో రెండో రోజు ఆటను ముగించిన భారత్.. మూడో రోజు తొలి బంతికి ముందే ఇన్నింగ్స్ డిక్లేర్ చేసింది. అనంతరం రెండో ఇన్నింగ్స్ మొదలెట్టిన లంక 3 ఓవర్లకు ఏడు పరుగులు చేసింది. ప్రస్తుతానికి లంక 13 పరుగుల ఆధిక్యంలో ఉంది.

# హై జంప్‌లో భారత్‌కు తొలి రజతం

## చరిత్ర సృష్టించిన బసంత్

అమెరికాలోని ఒరెగా వేదికగా జరుగుతున్న అండర్ 20 ఛాంపియన్‌షిప్స్ 2026లో భారత అథ్లెట్లు పతకాల వేట కొనసాగిస్తున్నారు. జావెలిన్ త్రోలో పదేళ్ల నిరీక్షణకు తెరదించుతూ అశిష్ యాదవ్‌రజతం కొల్లగొట్టగా.. హై జంప్‌లో బసంత్ కుమార్ మేఘ్వాల్ చరిత్ర సృష్టించాడు. పురుషుల ఫైనల్లో సత్తా చాటిన బసంత్ వ్యక్తిగత అత్యుత్తమ ప్రదర్శనతో వెండి వెలుగులు విరజిమ్మాడు.

అండర్ 20 ఛాంపియన్‌షిప్స్‌లో భారత కుర్రాళ్లు రికార్డులు పట్టేస్తున్నారు. జావెలిన్ త్రోలో భావి తారగా ఎదుగుతున్న అశీష్ యాదవ్ సిల్వర్ మెడల్ సాధించిన మరునాడే.. హై జంపర్ బసంత్ కుమార్ మేఘ్వాల్ సైతం వెండి పతకం గెలుపొందాడు. ఆదివారం జరిగిన





ఫైనల్లో భారత అథ్లెట్ రెండో ప్రయత్నంలో ఏకంగా 2.21 మీటర్ల ఎత్తు దూకాడు. తద్వారా వ్యక్తిగత అత్యుత్తమ ప్రదర్వనతో రెండో స్థానంలో నిలిచి సిల్వర్ మెడల్ అందుకున్నాడు.అండర్ 20 ఛాంపియన్‌షిప్స్‌లో భారత్‌కు హై జంప్‌లో తొలి పతకం సాధించిన బసంత్ చరిత్రకెక్కాడు. లాంగ్ జంప్‌లో షహన్వాజ్ ఖాన్ కాంస్యంతో మెరిశాడు. శనివారం పురుషుల జావెలిన్ త్రో ఫైనల్లో అశీష్ యాద వ్ 74.09 మీటర్ల దూరం ఈటెను విసిరి రెండో స్థానంతో రజతం పట్టేసిన విషయం తెలిసిందే. పదేళ్ల క్రితం నీరజ్ పసిడి గెలిచిన ఈ టోర్నీలో అశీష్ అంచనాలు అందుకు ంటూ మువ్వన్నెల జెండాను రెపరెపలాడించాడు.

# శ్రీలంక ఎలెవన్‌తో వార్మప్ మ్యాచ్

## టీమిండియా ఘన విజయం




శ్రీలంక ఎలెవన్‌తో కొలంబో వేదికగా జరిగిన మూడు రోజుల వార్మప్ టెస్టు మ్యాచ్‌లో భారత జట్టు 6 వికెట్ల తేడాతో విజయం సాధించింది. మూడో రోజు 207 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన టీమిండియా.. 4 వికెట్లు కోల్పోయి ఛేదించింది. యశస్వి జైస్వాల్(61లి) హాఫ్ సెంచరీ చేసి రిటైర్డ్ హర్ట్ అయ్యాడు. గాయం బారిన పడిన కెప్టెన్ శుభ్‌మన్ గిల్(44) నేడు బ్యాట్ పట్టాడు. స్టార్ బౌలర్ సిరాజ్(32లి) కీలక ఇన్నింగ్స్ ఆడి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఆఖరిలో హ్యాట్రిక్ సిక్సర్లు బాది ఆశ్చర్య పరిచాడు. శ్రీలంక ఎలెవన్ బౌలర్లలో కేషారా 2 విశ్వా ఫెర్నాండో, రమేశ్ మెండీస్ తలొక వికెట్ పడగొట్టారు.తొలి ఇన్నింగ్స్‌లో శ్రీలంక ఎలెవన్ 363/8 వద్ద డిక్లేర్ చేసిన సంగతి తెలిసిందే. తొలి రోజు వికెట్లు తీయడానికి ఇబ్బంది పడిన భారత బౌలర్లు.. రెండో రోజు రాణించారు. తొలి ఇన్నింగ్స్‌లో భారత్ 357/6 వద్ద డిక్లేర్ ఇచ్చింది. దేవదత్ పడిక్కల్(142లి) సూపర్ సెంచరీ చేశాడు. రవీంద్ర జడేజా(63లి) రాణించాడు. రెండో ఇన్నింగ్స్‌లో శ్రీలంక ఎలెవన్ 200/6 వద్ద డిక్లేర్ ప్రకటించింది. తొలి ఇన్నింగ్స్‌తో కలిపి 207 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన టీమిండియా.. అద్భుతంగా ఛేదించింది.

# షేర్-ఇ-పంజాబ్ టీ20 లీగ్‌లో అభిషేక్ శర్మ గిల్

## ఏ జట్ల తరపున ఆడనున్నారంటే

పంజాబ్ క్రికెట్ సంఘం (పీసీఏ) ఆధ్వర్యంలో తొలిసారిగా జరగనున్న షేర్-ఇ-పంజాబ్ టీ20 లీగ్‌కు స్టార్ క్రికెటర్లు సిద్ధమయ్యారు. భారత కెప్టెన్ శుభ్‌మన్ గిల్, యువ సంచలనం అభిషేక్ శర్మలను అధికారులు మార్కీ ప్లేయర్లుగా ప్రకటించారు. దీంతో తొలి సీజన్‌లోనే ఈ లీగ్‌కు భారీ క్రేజ్ లభించింది. గిల్ ఫజిల్కా ఫాల్కన్స్ తరపున బరిలోకి దిగనుండగా.. అభిషేక్ శర్మ అమృత్‌సర్ సూర్మాస్‌కు ప్రాతినిధ్యం వహించనున్నాడు. వీరితో పాటు స్టార్ ప్లేయర్లు అర్ష్‌దీప్ సింగ్, ప్రభ్‌సిమ్రన్ సింగ్, రమణ్‌దీప్ సింగ్, గుర్నూర్ బ్రార్‌లు కూడా మార్కీ ప్లేయర్లుగా వివిధ జట్లకు ఎంపికయ్యారు.ఆరు జట్లతో జరగనున్న ఈ టోర్నీలో మొత్తం 27 మ్యాచ్‌లు ఉంటాయి. ఆగస్టు 30 నుంచి సెప్టెంబర్ 13 వరకు ఈ పోటీలు నిర్వహించనున్నారు. న్యూ చండీగఢ్‌లోని పీసీఏ ఇంటర్నేషనల్ క్రికెట్





స్టేడియంలో లీగ్‌ను అధికారికంగా ప్రారంభించారు. పంజాబ్ నుంచి మరింత మంది ప్రతిభావంతులైన క్రికెటర్లను వెలుగులోకి తీసుకురావడమే ఈ లీగ్ ప్రధాన లక్ష్యమని పీసీఏ పేర్కొంది. తన స్వస్థలం ఫజిల్కాకు చెందిన గిల్ కూడా ఈ టోర్నీపై ఆశాభావం వ్యక్తం చేశాడు. 'పంజాబ్ ఎప్పటినుంచో గొప్ప క్రికెటర్లను భారత జట్టుకు అందిస్తోంది. ఈ లీగ్ ద్వారా మరింత మంది ప్రతిభావంతులు వెలుగులోకి వస్తారని నమ్ముతున్నా' అని గిల్ తెలిపాడు.

**అదే లక్ష్యం..**

షేర్-ఇ-పంజాబ్ టీ20 లీగ్‌లో రౌండ్ రాబిన్ విధానంలో మ్యాచ్‌లు జరుగుతాయి. ఒక్కో ఫ్రాంచైజీకి ఒక మార్కీ ప్లేయర్‌తో పాటు కనీసం ఇద్దరు ఐకాన్ ప్లేయర్లను తీసుకునే అవకాశం ఉంటుంది. ప్రతి జట్టుకు రూ.45 లక్షల బడ్జెట్ కేటాయించగా.. గరిష్ఠంగా 20 మంది ఆటగాళ్లతో స్క్వాడ్‌ను ఏర్పాటు చేసుకోవచ్చు.

యువ క్రికెటర్లకు స్టార్ ఆటగాళ్లతో కలిసి ఆడే అవకాశం కల్పించి.. వారిని ఉన్న త స్థాయి క్రికెట్‌కు సిద్ధం చేయడమే ఈ లీగ్ ప్రధాన ఉద్దేశమని పీసీఏ భావిస్తోంది.

పం జాబ్ క్రికెట్‌కు మరింత మంది ప్రతిభావంతులను అందించే వేదికగా షేర్-ఇ-పంజాబ్ టీ20 లీగ్‌ను తీర్చిదిద్దాలని భావిస్తోంది.

# బంగ్లాదేశ్ పర్యటనకు టీమిండియా

## కేంద్రం అనుమతి కోరనున్న బీసీసీఐ




భారత క్రికెట్ జట్టు బంగ్లాదేశ్ పర్యటనపై ఇంకా ఉత్కంఠ కొనసాగుతోంది. దీనికి సంబంధించి కేంద్ర ప్రభుత్వ అనుమతి కోరాలని బీసీసీఐ నిర్ణయించినట్లు తెలు స్తోంది. ప్రస్తుత పరిస్థితుల్లో బోర్డు సొంతంగా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని, త్వరలోనే కేంద్రాన్ని సంప్రదించనున్నట్లు బీసీసీఐ ఉన్నతాధికారి ఒకరు వెల్లడించారు. అయితే తమ దేశానికి రావాలని బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు (బీసీబీ) ఇప్పటికే బీసీసీఐకి లేఖ రాసిన సంగతి తెలిసిందే. రెండు దేశాల క్రికెట్ బోర్డుల మధ్య నిరంతరం సంప్రదింపులు జరుగుతున్నాయని బీసీసీఐ అధికారి తెలి పారు. త్వరలోనే పర్యటనపై మరింత స్పష్టత వస్తుందని పేర్కొన్నారు.ఆగస్టు 29 నుంచి సెప్టెంబర్ 15 వరకు భారత్‌తో పరిమిత ఓవర్ల సిరీస్‌కు బంగ్లాదేశ్ షెడ్యూల్ విండోను కేటాయించింది. ఇందులో మూడు వన్డేలు, మూడు టీ20లు ఉన్నాయి. సెప్టెంబర్ 1, 3, 6 తేదీల్లో వన్డేలు.. సెప్టెంబర్ 9, 12, 13 తేదీల్లో టీ20లు జరగాల్సి ఉంది. ఆగస్టు 28న భారత జట్టు బంగ్లాదేశ్‌కు చేరుకోవాల్సి ఉంది. అయితే కేంద్ర ప్రభుత్వ అనుమతిపైనే పర్యటన ఆధారపడి ఉన్నట్లు సమాచారం.

**ముస్తాఫిజుర్ వివాదంతోనే..**

భారత్-బంగ్లాదేశ్ క్రికెట్ సంబంధాల్లో గత కొంతకాలంగా నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్య ంలో ఈ పర్యటనపై అనిశ్చితి కొనసాగుతోంది. 2026 ఐపీఎల్ వేలంలో బంగ్లాదేశ్ పేసర్ ముస్తాఫిజుర్ రెహమాన్‌ను కోల్‌కతా నైట్‌రైడర్స్ రూ.9.20 కోట్లకు కొనుగోలు చేసింది. అయితే ఆ తర్వాత బీసీసీఐ ఆదేశా లతో అతడిని జట్టు నుంచి విడుదల చేయాల్సి వచ్చింది. ఈ పరిణామంపై బంగ్లాదేశ్ తీవ్రం గా స్పందించింది. అనంతరం భద్రతా కారణాలను చూపుతూ 2026 టీ20 ప్రపంచకప్ కోసం భారత పర్యటనకు తమ జట్టు రాదని బీసీబీ ప్రకటించింది. బంగ్లాదేశ్ మ్యాచ్‌లను భారత్ నుంచి ఇతర వేదికలకు మార్చాలని ఐసీసీని కోరింది. ఈ వివాదం అంతర్జాతీయ క్రికెట్‌కే పరిమితం కాలేదు. ముస్తాఫిజుర్ వ్యవహారం నేపథ్యంలో బంగ్లాదేశ్‌లో ఐపీఎల్ ప్రసారం, ప్రచారాన్ని ఆ దేశ ప్రభుత్వం నిరవధికంగా నిలిపివేసింది.

**గతంలోనూ వాయిదా..**

భారత జట్టు 2025 ఆగస్టులో బంగ్లాదేశ్‌లో మూడు వన్డేలు, మూడు టీ20లు ఆడాల్సి ఉంది. అయితే అంతర్జాతీయ క్రికెట్ కట్టుబా ట్లు, షెడ్యూల్ సౌలభ్యం కారణంగా ఆ పర్యట నను 2026 సెప్టెంబర్‌కు వాయిదా వేశారు. ఇప్పుడు ఈ సిరీస్ ఇరు దేశాల క్రికెట్ సంబంధాలకు కీలకంగా మారింది. బంగ్లా-భారత్ మధ్య మ్యాచ్ నిర్వహించాలని బీసీబీ పట్టుదలగా ఉంది. ఇరు బోర్డుల మధ్య సంప్రదింపులు కొనసాగుతున్న నేపథ్యంలో కేంద్రం నుంచి వచ్చే నిర్ణయంపైనే సిరీస్ భవి తవ్యం ఆధారపడి ఉంది. ఈ పర్యటన జరి గితే గత కొంతకాలంగా దెబ్బతిన్న భారత్-బంగ్లాదేశ్ క్రికెట్ సంబంధాలను సాధారణ స్థితికి తీసుకురావడానికి ఉపయోగప డుతుందని బీసీబీ ఆశిస్తోంది.

# ఢిల్లీ క్యాపిటల్స్‌లో కీలక మార్పులు కోచింగ్

## బృందంలో గంగూలీ యువరాజ్ సింగ్

ఐపీఎల్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ ఫ్రాంచైజీలో కీలక మార్పులు చోటు చేసుకోనున్నాయా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. భారత క్రికెట్ దిగ్గజాలు సౌరభ్ గంగూలీ, యువరాజ్ సింగ్ బెంగళూరులోని జస్ట్ క్రికెట్ అకాడమీలో నిర్వహించిన శిక్షణ శిబిరంలో కనిపించడంతో ఈ చర్చ మొదలైంది. డీసీ హెడ్ ఆఫ్ క్రికెట్‌గా గంగూలీ మళ్లీ బాధ్యతలు నిర్వర్తించనున్నాడంటూ గత కొంతకాలంగా వార్తలు వస్తోన్న సంగతి తెలిసిందే. తాజాగా యువీ, గంగూలీ ఢిల్లీ శిక్షణ శిబిరంలో కనిపించడంతో సహాయక బృందంలో భారీ మార్పులు ఉండొచ్చన్న వార్తలకు మరింత బలం చేకూరింది.ఈ శిక్షణ శిబిరంలో యువరాజ్ నెట్స్ వద్దే ఉండి యువ బ్యాటర్లకు సాంకేతిక సూచనలు చేశాడు. ముఖ్యంగా పవర్ హిట్టింగ్ మెరుగుపరుచుకోవడంపై ప్లేయర్లకు సలహాలు ఇస్తూ కనిపించాడు. మరోవైపు గంగూలీ జట్టు కూర్పు, భవిష్యత్ ప్రణాళికలపై దృష్టి సారించినట్లు సమాచారం. భారత మాజీ లెగ్ స్పిన్నర్ అమిత్ మిశ్రా కూడా శిబిరంలో పాల్గొని స్థానిక బౌలర్ల ప్రతిభను పరిశీలించాడు. అయితే ఢిల్లీ క్యాపిటల్స్ ఫ్రాంచైజీ మాత్రం ఈ విషయం గురించి ఇప్పటివరకు ఎలాంటి అధికారిక




ప్రకటన చేయలేదు. కాగా గంగూలీ మరో సారి జట్టులో కీలక బాధ్యతలు చేపట్టనున్నట్లు సమాచారం. ఢిల్లీ క్యాపిటల్స్ హెడ్ ఆఫ్ క్రికెట్‌గా వ్యూహాత్మక వ్యవహారాలను పర్యవేక్షించే అవకాశం ఉంది. ఇక యువరాజ్ సింగ్ ఐపీఎల్‌లో తొలిసారి బ్యాటింగ్ మెంటార్‌గా బాధ్యతలు చేపట్టనున్నట్లు తెలుస్తోంది.

ఇటీవల కాలంలో యువరాజ్ సింగ్ పలువురు యువ బ్యాటర్లకు మెంటార్‌గా వ్యవహరిస్తున్న సంగతి తెలిసిందే. శుభ్‌మన్ గిల్, అభిషేక్ శర్మ వంటి ఆటగాళ్లు అతడి సూచనలను ప్రశంసించారు. దీంతో ఢిల్లీ క్యాపిటల్స్ బ్యాటి ంగ్ విభాగానికి యువరాజ్ మార్గదర్శకత్వం కలిసొస్తుందని ఫ్రాంచైజీ భావిస్తున్నట్లు సమా చారం. వచ్చే సీజన్ నుంచి జేఎస్‌డబ్ల్యూ సంస్థ పూర్తిస్థాయి నిర్వహణ బాధ్యతలు చేపట్టనున్న నేపథ్యంలో సపోర్ట్ స్టాఫ్‌తో పాటు ఆటగాళ్ల ఎంపికలోనూ భారీ మార్పులు ఉండే అవకాశం ఉంది. ఇప్పటివరకు ఐపీఎల్ టైటి ల్ గెలవని ఢిల్లీ క్యాపిటల్స్.. ఈసారి పక్కా ప్రణాళికతో బరిలోకి దిగేందుకు సిద్ధమ వుతున్నట్లు తెలుస్తోంది. ఇక ఢిల్లీ అభిమా నులకు మరో గుడ్ న్యూస్ కూడా ఉంది. లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ నుంచి స్టార్ ప్లేయర్ రిషభ్ పంత్‌ను తిరిగి జట్టులోకి తీసుకొచ్చే ప్రక్రియను ఫ్రాంచైజీ పూర్తి చేసింది. గంగూలీ వ్యూహాలు.. యువరాజ్ బ్యాటింగ్ మంత్రాలు.. పంత్ నాయకత్వం కలిస్తే ఢిల్లీ క్యాపిటల్స్ రూపురేఖలు పూర్తిగా మారే అవకాశం ఉందనే చర్చ సాగుతోంది.

## విజయ్ సేతుపతి స్లమ్ డాగ్ నుంచి అదిరిపోయే

# అప్డేట్ ఇంటెన్స్ లుక్‌లో టబు




కోలీవుడ్ వెర్సటైల్ యాక్టర్ మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి, టాలీవుడ్ డాషింగ్ డైరెక్టర్ పూరి జగన్నాథ్ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న యాక్షన్ ఎంటర్‌టైనర్ 'స్లమ్ డాగ్'పై మరోసారి ఆసక్తి పెరుగుతోంది. ఈ ప్రాజెక్ట్ ప్రకటించిన సమయంలోనే విజయ్ సేతుపతి, పూరి జగన్నాథ్ కాంబినేషన్ కావడంతో ప్రేక్షకుల్లో భారీ అంచనాలు ఏర్పడ్డాయి. అయితే సినిమా నిర్మాణం అనుకున్న దానికంటే ఎక్కువ సమయం తీసుకోవడంతో విడుదల ఆలస్యమవుతూ వచ్చింది. కొంతకాలం పాటు చిత్రబృందం నుంచి ఎలాంటి అప్‌డేట్స్ లేకపోవడంతో సినిమాపై చర్చ కూడా తగ్గిపోయింది. తాజాగా మేకర్స్ మళ్లీ ప్రమోషన్ మొదలుపెట్టడంతో 'స్లమ్ డాగ్' మరోసారి వార్తల్లో నిలుస్తోంది. ఈ సినిమా నుంచి తాజాగా సీనియర్ నటి టబుకు సంబంధించిన ఫస్ట్ లుక్‌ను చిత్రబృందం విడుదల చేసింది. ఇంటెన్స్ లుక్‌లో కనిపిస్తున్న టబును 'గౌరి హెగ్డే' అనే పాత్రలో పరిచయం చేశారు. పోస్టర్‌ను పరిశీలిస్తే టబు పాత్ర సినిమాకు చాలా కీలకంగా ఉండబోతుందనే ఆసక్తి కలుగుతోంది. ఆమె పాత్ర స్వభావం, కథలో ఎలాంటి మలుపులు తీసుకురాబోతుందనే విషయాలను మాత్రం మేకర్స్ ప్రస్తుతానికి సీక్రెట్‌గా ఉంచారు. అంతేకాదు.. టబు పాత్రకు సంబంధించిన గ్లింప్స్‌ను ఆగస్టు 10న ఉదయం 11 గంటలకు విడుదల చేయనున్నట్లు చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది. దీంతో ఈ గ్లింప్స్‌పై ప్రేక్షకుల్లో ఆసక్తి పెరిగింది. విజయ్ సేతుపతి, పూరి జగన్నాథ్ కాంబినేషన్‌లో వస్తున్న ఈ చిత్రం సాలిడ్ యాక్షన్ బ్యాక్‌డ్రాప్‌లో తెరకెక్కుతున్నట్లు తెలుస్తోంది. పూరి జగన్నాథ్ సినిమాల్లో కనిపించే మాస్ ఎలిమెంట్స్‌కు విజయ్ సేతుపతి నటన తోడవడంతో ఈ ప్రాజెక్ట్‌పై మొదటి నుంచే మంచి బజ్ ఉంది. ఈ సినిమాను జేబీ మోషన్ పిక్చర్స్, ఛార్మి సంయుక్తంగా నిర్మిస్తున్నారు. పాన్ ఇండియా స్థాయిలో సినిమాను విడుదల చేసేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. ఇప్పటివరకు ఆలస్యం కారణంగా సైలెంట్‌గా ఉన్న 'స్లమ్ డాగ్' నుంచి వరుస అప్‌డేట్స్ రాబోతున్నట్లు తెలుస్తోంది. టబు గ్లింప్స్‌తో మొదలైన ఈ కొత్త ప్రమోషన్ క్యాంపెయిన్.. రాబోయే రోజుల్లో మరిన్ని ఆసక్తికరమైన అప్డేట్స్‌తో సినిమాపై హైప్‌ను పెంచే అవకాశం ఉంది.

## ఓటీటీలోకి స్పైడర్ మ్యాన్ బ్రాండ్ న్యూ డే రూ.12 వేల

### కోట్ల వసూళ్లతో దూసుకెళ్తున్న మూవీ స్ట్రీమింగ్ ఎప్పుడంటే



మార్వెల్ సినిమాటిక్ యూనివర్స్ సోనీ పిక్చర్స్ కాంబినేషన్‌లో టామ్ హాలండ్ హీరోగా తెరకెక్కిన మోస్ట్ అవైటెడ్ సూపర్ హీరో మూవీ 'స్పైడర్ మ్యాన్: బ్రాండ్ న్యూ డే' బాక్సాఫీస్ వద్ద సంచలనం సృష్టిస్తోంది. భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకులను ఆకట్టుకుంటూ వసూళ్ల వర్షం కురిపిస్తోంది. ముఖ్యంగా భారతదేశంలోనూ స్పైడర్ మ్యాన్‌కు ఉన్న క్రేజ్ మరోసారి స్పష్టమైంది. భారత్‌లో ఐమాక్స్ స్క్రీన్లు అందుబాటులో లేకపోయినప్పటికీ 'స్పైడర్ మ్యాన్: బ్రాండ్ న్యూ డే' తొలి మూడు రోజుల్లోనే సుమారు రూ.309 కోట్ల గ్రాస్ వసూళ్లు సాధించినట్లు సమాచారం. దీంతో ఇండియన్ బాక్సాఫీస్ వద్ద ఈ సినిమా కొత్త రికార్డులు నమోదు చేస్తోంది. ఇక అంతర్జాతీయ మార్కెట్‌లోనూ స్పైడీ దూకుడు కొనసాగుతోంది. విడుదలైన వారం రోజులు పూర్తికాకముందే ఈ చిత్రం 1 బిలియన్ డాలర్ల గ్రాస్ మార్క్‌ను అందుకున్నట్లు తెలుస్తోంది. 'అవెంజర్స్: ఎండ్‌గేమ్' తర్వాత ఇంత వేగంగా ఈ మైలురాయిని చేరుకున్న చిత్రాల్లో ఇదొకటిగా నిలిచింది. ప్రస్తుతం ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా రూ.12 వేల కోట్లకు పైగా గ్రాస్ వసూళ్లు సాధించినట్లు సమాచారం. ఇదే జోరు కొనసాగితే త్వరలోనే 2 బిలియన్ డాలర్ల క్లబ్‌లోకి కూడా అడుగుపెట్టే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. థియేటర్లలో రికార్డు స్థాయి వసూళ్లతో దూసుకెళ్తున్న 'బ్రాండ్ న్యూ డే' ఓటీటీ రిలీజ్‌పై కూడా ప్రేక్షకుల్లో ఆసక్తి పెరిగింది. తాజా సమాచారం ప్రకారం ఈ సినిమా సెప్టెంబర్ చివరి వారంలో లేదా అక్టోబర్ 2026లో డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లోకి వచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది. అయితే, థియేట్రికల్ రన్ ఎంతకాలం కొనసాగుతుందనే దానిపై ఓటీటీ విడుదల తేదీ ఆధారపడి ఉంటుంది. ప్రస్తుతం సినిమా భారీ వసూళ్లు సాధిస్తున్న నేపథ్యంలో డిజిటల్ రిలీజ్‌ను కొంత ఆలస్యం చేసే అవకాశం కూడా ఉందనే ప్రచారం జరుగుతోంది. సోనీ పిక్చర్స్‌కు సంబంధించిన గ్లోబల్ డిజిటల్ డీల్ ప్రకారం ఈ సినిమా థియేట్రికల్ రన్ పూర్తైన తర్వాత నెట్‌ఫ్లిక్స్‌లోకి వచ్చే అవకాశం ఉందనే టాక్ వినిపిస్తోంది. అయితే భారతదేశానికి సంబంధించిన డిజిటల్ స్ట్రీమింగ్ విషయంలో మాత్రం పరిస్థితి కొంత భిన్నంగా ఉండొచ్చని తెలుస్తోంది. ప్రస్తుతం ఇండియాలో మార్వెల్‌కు సంబంధించిన పలు సినిమాలు, ముఖ్యంగా వీజఖ కంటెంట్ జియోహాట్‌స్టార్‌లో అందుబాటులో ఉంది. 'స్పైడర్ మ్యాన్: నో వే హోమ్' కూడా అక్కడే స్ట్రీమింగ్ అవుతోంది. దీంతో 'బ్రాండ్ న్యూ డే' కూడా భారతీయ ప్రేక్షకుల కోసం జియోహాట్‌స్టార్‌లోకి వచ్చే అవకాశాలను కొట్టిపారేయలేమనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

అయితే నెట్‌ఫ్లిక్స్, జియో హాట్‌స్టార్‌లో ఏ ప్లాట్‌ఫామ్ ఈ సినిమా డిజిటల్ హక్కులను దక్కించుకుంటుందనే విషయంపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

## మహేశ్‌బాబు పుట్టినరోజు వేళ శుభాకాంక్షల వెల్లువ

# చిరంజీవి పవన్ వెంకటేష్ ప్రత్యేక విషెస్



టాలీవుడ్ సూపర్‌స్టార్ మహేశ్‌బాబు పుట్టినరోజు సందర్భంగా సోషల్ మీడియా మొత్తం శుభాకాంక్షలతో హోరెత్తుతోంది. ఆగస్టు 9న మహేశ్‌బాబు జన్మదినాన్ని పురస్కరించుకుని సినీ ప్రముఖులు, అభిమానులు ఆయనకు ప్రత్యేకంగా విషెస్ చెబుతున్నారు. మహేశ్ సినీ ప్రయాణం, సేవా కార్యక్రమాలను గుర్తుచేసుకుంటూ పలువురు స్టార్ హీరోలు ఆయనపై తమ అభిమానాన్ని చాటుకున్నారు. మెగాస్టార్ చిరంజీవి మహేశ్‌బాబుకు ప్రత్యేకంగా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. మహేశ్ ఎదుగుదలను ఎన్నో ఏళ్లుగా చూస్తూ రావడం తనకు ఎంతో ఆనందాన్ని ఇస్తోందని చిరంజీవి పేర్కొన్నారు. భారతీయ సినిమాలో అత్యంత ప్రేమాభిమానాలు పొందుతున్న ప్రముఖ నటుల్లో ఒకరిగా మహేశ్ ఎదగడం గర్వంగా ఉందని అన్నారు. భగవంతుడు ఎల్లప్పుడూ మహేశ్‌ను ఆశీర్వదించాలని కోరుకుంటున్నట్లు చిరంజీవి తెలిపారు. మరోవైపు మహేశ్‌బాబుకు శుభాకాంక్షలు చెబుతూ పవన్ కళ్యాణ్ క్రియేటివ్ వర్క్స్ కూడా ప్రత్యేక సందేశాన్ని పంచుకుంది. సూపర్‌స్టార్ మహేశ్‌బాబుకు హృదయపూర్వక పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ.. ఆయనకు మంచి ఆరోగ్యం, సంతోషం, మరెన్నో విజయాలు దక్కాలని ఆకాంక్షించింది. ముఖ్యంగా మహేశ్‌బాబు చేస్తున్న సేవా కార్యక్రమాలను ఈ సందర్భంగా ప్రశంసించారు. చిన్నారులకు సహాయం చేయడంలో ఆయన చూపిస్తున్న నిబద్ధత, మానవతా దృక్పథం ఎంతోమందికి స్ఫూర్తిగా నిలుస్తోందని పేర్కొన్నారువిక్టరీ వెంకటేష్ కూడా తనదైన శైలిలో మహేశ్‌బాబుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. 'నా చిన్నోడు మహేష్' అంటూ ఆప్యాయంగా సంబోధించిన వెంకటేష్.. మహేశ్ జీవితంలో ఎల్లప్పుడూ ప్రేమ, నవ్వులు నిండాలని ఆకాంక్షించారు. అంతేకాదు, మహేశ్ నటిస్తున్న 'వారణాసి'పై కూడా వెంకటేష్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ సినిమాలో రుద్ర పాత్రలో మహేశ్ రగ్గడ్‌గా, హ్యాండ్సమ్‌గా కనిపిస్తున్నాడని ప్రశంసించారు. వచ్చే ఏడాది 'వారణాసి'తో మహేశ్ ప్రపంచాన్ని ఏలబోతున్నాడని పేర్కొంటూ.. ఆ సినిమాను చూసేందుకు తాను ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నానని తెలిపారు. మహేశ్‌బాబు ప్రస్తుతం దర్శకధీరుడు ఎస్ఎస్ రాజమౌళి తెరకెక్కిస్తున్న భారీ ప్రాజెక్ట్ 'వారణాసి'లో నటిస్తున్నారు. ఈ సినిమాకు సంబంధించిన మహేశ్ లుక్స్ ఇప్పటికే అభిమానుల్లో భారీ హైప్‌ను క్రియేట్ చేశాయి. రుద్ర పాత్రలో మహేశ్ కనిపించిన తీరు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఇక మహేశ్‌బాబు పుట్టినరోజు సందర్భంగా అభిమానులు కూడా భారీ ఎత్తున సెలబ్రేషన్స్ నిర్వహిస్తున్నారు. థియేటర్లలో ఆయన పాత సినిమాల రీ-రిలీజ్‌లు, ప్రత్యేక కార్యక్రమాలు, సోషల్ మీడియాలో ట్రెండ్స్‌తో సూపర్‌స్టార్ బర్త్‌డేను ఘనంగా జరుపుకుంటున్నారు.

## వైజాగ్ సినీ ప్రియులకు గుడ్ న్యూస్

### విశాఖలో ఏఏఏ సినిమాస్'ని ఘనంగా ప్రారంభించిన అల్లు అర్జున్



టాలీవుడ్ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ తన థియేటర్ల వ్యాపారాన్ని మరింత విస్తరిస్తూ, ఆంధ్రప్రదేశ్‌లోని ప్రముఖ నగరమైన విశాఖపట్నంలో అత్యాధునిక హంగులతో కూడిన 'ఏఏఏ సినిమాస్' మల్టీప్లెక్స్‌ను ప్రారంభించారు. వైజాగ్‌లోని ఇనార్బిట్ మాల్ వేదికగా ఏర్పాటు చేసిన ఈ అత్యాధునిక థియేటర్ ప్రారంభోత్సవ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ఏషియన్ సినిమాస్ తో కలిసి అల్లు అర్జున్ ఈ ప్రాజెక్ట్‌ను ముందుకు తీసుకువెళుతున్నారు. ఈ మల్టీప్లెక్స్ విశాఖ సినీ ప్రియులకు ఒక సరికొత్త మరియు ప్రపంచస్థాయి సినిమా అనుభూతిని అందించనుంది.

ఇది ఆంధ్రప్రదేశ్లోనే అతిపెద్ద ఎల్ఈడీ సినిమా స్క్రీన్ అని తెలుస్తుంది. భారత దేశం లోనే మొట్టమొదటి ఎల్ఈడీ ప్రొజెక్షన్ క్యూ-లక్సన్ స్క్రీన్‌ను ఇందులో అమర్చారు. మొత్తం 8 స్క్రీన్లతో, 1,556 సీటింగ్ సామర్థ్యంతో పాటు విఐపి అతిథుల కోసం ప్రత్యేకంగా 'ఐకాన్ స్టార్ లాంజ్' మరియు '82 లాంజ్'లను ఏర్పాటు చేశారు.

## అల్లరి నరేష్ కొత్త సినిమా రంభ

# ఊర్వశి మేనక టీజర్ డేట్ ఫిక్స్





టాలీవుడ్ కామెడీ కింగ్ అల్లరి నరేష్ తన సిగ్నేచర్ కామెడీ జోనర్‌తో మరోసారి ప్రేక్షకులను కడుపుబ్బా నవ్వించడానికి సిద్ధమయ్యారు. ఆయన నటిస్తున్న తాజా చిత్రం 'రంభ ఊర్వశి మేనక' ఈ చిత్రం నుంచి మేకర్స్ తాజాగా ఒక క్రేజీ అప్‌డేట్‌ను విడుదల చేశారు. ఈ సినిమా నుంచి ఆగష్టు 11న టీజర్ విడుదల చేయబోతున్నట్లు ప్రకటించారు. టీజర్ డేట్‌లో మాత్రమే చిన్న సర్దుబాటు... ఎంటర్‌టైన్‌మెంట్‌లో మాత్రం ఎలాంటి సర్దుబాట్లు ఉండవు" అంటూ చిత్ర యూనిట్ ఈ సినిమాపై అంచనాలను మరింత పెంచేసింది. ఈ చిత్రానికి సంబంధించిన మోస్ట్ అవేటెడ్ టీజర్ ఆగష్టు 11న గ్రాండ్‌గా లాంచ్ కానుంది. అల్లరి నరేష్ పాత కామెడీ టైమింగ్‌ను గుర్తుచేసేలా ఈ సినిమా ఉండబోతుందని పోస్టర్లు చూస్తేనే అర్థమవుతోంది.

ఈ చిత్రంలో అల్లరి నరేష్ సరసన సురభి హీరోయిన్‌గా నటిస్తుండగా, చంద్రమోహన్ దర్శకత్వం వహిస్తున్నారు. హాస్య మూవీస్ మరియు అన్నపూర్ణ స్టూడియోస్ పతాకాలపై రాజేష్ దండా, లెమన్ ప్రసాద్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. శ్రీచరణ్ పాకాల సంగీతం అందిస్తున్న ఈ సినిమాపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. అల్లరి నరేష్ మార్క్ ఫుల్-ఆన్ ఎంటర్‌టైన్‌మెంట్‌తో రాబోతున్న ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా సెప్టెంబర్ 4, 2026న ఘనంగా విడుదల కానుంది. థియేటర్లలో నవ్వుల వర్షం కురిపించేందుకు రెడీ అవుతున్న ఈ సినిమా టీజర్ కోసం అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

## వీసా కారణంగా సిడ్నీ స్టేజ్ షో రద్దు అభిమానులకు

# క్షమాపణలు చెప్పిన మోహన్ లాల్



ఆస్ట్రేలియాలోని సిడ్నీ వేదికగా జరగాల్సిన తన లైవ్ స్టేజ్ షో వీసా సమస్య కారణంగా వాయిదా పడటంతో మలయాళ సూపర్ స్టార్ మోహన్ లాల్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఊహించని పరిణామం పట్ల ఆయన అభిమానులకు, నిర్వాహకులకు క్షమాపణలు చెబుతూ సింగపూర్ నుండి ఒక వీడియో సందేశాన్ని విడుదల చేశారు. తన 50 ఏళ్ల సినీ కెరీర్‌లో ఇలాంటి పరిస్థితి ఎదురు కావడం ఇదే మొదటిసారి అని ఆయన పేర్కొన్నారు. సింగపూర్ లో ఉన్న తనకు ఆస్ట్రేలియా వీసా సమయానికి రాకపోవడం వల్లనే తాను సిడ్నీ వెళ్లలేకపోయానని, అయితే సింగర్ కేఎస్ చిత్రతో సహా మిగతా బృందమంతా ఇప్పటికే సిడ్నీ చేరుకున్నారని ఆయన తెలిపారు. ఇది టెక్నికల్ లేదా క్లెరికల్ పొరపాటు కావచ్చని, దీనికి ఎవరిని తాను బ్లేమ్ చేయదలచుకోలేదని, ఈ తప్పు పూర్తిగా తనదే నంటూ మొత్తం బాధ్యతను తానే మోస్తున్నట్లు మోహన్ లాల్ స్పష్టం చేశారు. ఈ ప్రదర్శన కోసం చాలా దూరం నుండి డ్రైవ్ చేసుకుని వచ్చిన ప్రేక్షకులకు హృదయపూర్వక క్షమాపణలు తెలుపుతున్నానని, తాను పూర్తిగా అసహాయ స్థితిలో ఉన్నానని ఆయన భావోద్వేగానికి గురయ్యారు. త్వరలోనే అదే టీమ్‌తో మళ్లీ సిడ్నీకి వచ్చి అద్భుతమైన షోను నిర్వహిస్తామని ఆయన అభిమానులకు గట్టి హామీ ఇచ్చారు.

## వెండితెరను వణికించేందుకు రాబోతున్న మీర్జాపూర్ ట్రైలర్ వచ్చేది ఆరోజే

భారతీయ ఓటీటీ చరిత్రలో సరికొత్త సంచలనాలు సృష్టించి, ప్రేక్షకులను విపరీతంగా అలరించిన మోస్ట్ పాపులర్ క్రైమ్ థ్రిల్లర్ ఫ్రాంచైజీ 'మీర్జాపూర్' ఇప్పుడు బిగ్ స్క్రీన్ పైకి దూసుకొస్తోంది. ఓటీటీ నుంచి నేరుగా వెండితెరపైకి అడుగుపెడుతున్న ఈ భారీ చిత్రం 'మీర్జాపూర్: ది మూవీ' కోసం దేశవ్యాప్తంగా ఉన్న సినీ ప్రియులు ఎంతగానో ఎదురుచూస్తున్నారుకాగా, సినిమాపై అంచనాలను తారాస్థాయికి తీసుకువెళ్లేందుకు మేకర్స్ తాజాగా ఒక క్రేజీ అప్‌డేట్‌ను అనౌన్స్ చేశారు. ఈ చిత్రానికి సంబంధించిన మోస్ట్ అవేటెడ్ ట్రైలర్‌ను ఆగష్టు 11న గ్రాండ్‌గా విడుదల చేయబోతున్నట్లు ప్రకటించారు. విడుదల తేదీ దగ్గర పడుతుండటంతో సోషల్ మీడియాలో అభిమానుల ఉత్సాహం తారస్థాయికి చేరింది. కాలీన్ భయ్యా (పంకజ్ త్రిపాఠి), గుడ్డు పండిట్ (అలీ ఫజల్) మరియు అందరితో పాటు ప్రత్యేక ఆకర్షణగా నిలిచే మున్నా భయ్యా (దివ్యేందు) వంటి ఐకానిక్ పాత్రలతో ఈ సినిమా తెరకెక్కుతోంది. కేవలం డిజిటల్ స్క్రీన్‌లకే పరిమితం కాకుండా, ఈసారి ఏకంగా వెండితెరపై పవర్-ప్యాక్డ్ యాక్షన్‌తోకానుంది.

## కొరియన్ కనకరాజు దూకుడు కొడుకు

### సినిమా హిట్‌పై నాగబాబు ఎమోషనల్ ట్వీట్

మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ హీరోగా మేర్లపాక గాంధీ దర్శకత్వంలో తెరకెక్కిన హారర్ కామెడీ ఎంటర్‌టైనర్ 'కొరియన్ కనకరాజు' బాక్సాఫీస్ వద్ద జోరు చూపిస్తోంది. రాయలసీమ నేటివిటీకి కొరియన్ కల్చర్‌ను జోడించి తెరకెక్కించిన ఈ విభిన్నమైన కథ ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. ఆగస్టు 7న థియేటర్లలోకి వచ్చిన ఈ సినిమాకు తొలి షో నుంచే మంచి స్పందన రావడంతో కలెక్షన్ల పరంగా కూడా దూసుకెళ్తోంది. ఈ చిత్రంలో వరుణ్ తేజ్ సరసన రితికా నాయక్ హీరోయిన్‌గా నటించగా.. సత్య తన కామెడీ టైమింగ్‌తో ప్రేక్షకులను కడుపుబ్బా నవ్విస్తున్నారు. అనంతపురం జిల్లా పెనుగొండ నేపథ్యంలో సాగే ఈ కథలో కనకరాజు అనే పల్లెటూరి యువకుడిని ఓ కొరియన్ ఆత్మ ఆవహిస్తుంది. ఆ తర్వాత అతడి జీవితంలో చోటుచేసుకునే విచిత్రమైన పరిణామాలు, కామెడీ సన్నివేశాలు సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలుస్తున్నాయి. 'కొరియన్ కనకరాజు' విడుదలైన తొలి రోజే దాదాపు రూ.10.2 కోట్ల గ్రాస్ వసూళ్లు సాధించినట్లు ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. మంచి ఆక్యుపెన్సీతో కొనసాగింది.